18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 29 నవంబర్ 2024 | పేజీలు 11

## శేషాచల లింగేశ్వరస్వామిని దర్శించుకున్న చంద్రబాబు నాయుడు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కర్మక్రియలు అనంతరం గురువారం సాయంత్రం కందులవారి పల్లి సమీపాన ఉన్న శేషాచల లింగేశ్వర స్వామి వారిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు.








## ఆదిశంకర కళాశాలలో
# విద్యార్థుల అగచాట్లు

**ఫీజుల కోసం జులుం... పరీక్ష ఫీజుకు లింకు?**
**తల్లిదండ్రుల అగచాట్లు... విద్యార్థులపై ఒత్తిడి!**

**గూడూరు, మేజర్‌న్యూస్:** పరీక్షల సమయంలో ఫీజుల పేరుతో ఆదిశంకర యాజమాన్యం పెడుతున్న ఇబ్బందులతో తల్లిదండ్రుల అగచాట్ల మధ్య విద్యార్థులు ఒత్తిడి గురౌతున్నారు. కళాశాల ఫీజులు, వసతి గృహంలో బకాయిలు చెల్లించాలంటూ చివరి క్షణంలో చేస్తున్న హడావిడి విద్యార్థులను పరీక్షల ఒత్తిడి కన్నా బకాయిల కోసం యాజమాన్యం చేస్తున్న హంగామా విద్యార్థుల్లో తీవ్ర మనోవేదనకు కారణమవుతోంది. పేద విద్యార్థులకు ప్రభుత్వ ఫీజు బకాయిలు ఒకవైపు... యాజమాన్య కోటాలో చేరిన విద్యార్థుల బకాయిలు బాధ మరోవిధంగా ఉంటే కళాశాల వసతి గృహంలో లేకున్నా బకాయిలు ఉన్నారంటూ చూపుతున్న సిబ్బంది నిర్వాహంతో మరికొంత మంది విద్యార్థులు అగచాట్లు పడుతున్నారు. ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం నిర్వాహంతో తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫీజుల కోసం పరీక్షల ముంగిట ఒత్తిడిచేస్తున్నట్లు ఆవేదన

మిగతా 2లో

## పద్మావతి అమ్మవారికి మంత్రి పట్టువస్త్రాల సమర్పణ

**రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయానికి చేరుకున్న మంత్రివర్యులకు టీటీడీ ఈఓ శ్యామల రావు, జేఈవోలు వీరబ్రహ్మం, గౌతమి, సివి అండ్ ఎస్వో శ్రీధర్, ఆలయ అర్చకులు, అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.

తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:



8 లో

## మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు కర్మక్రియల్లో పలువురు నివాళులు



8 లో

## బాధ్యతలు అప్పగించాలని డీఎల్పీఓ ఆదేశాలు

**నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందించిన అధికారులు**

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** "బదిలీ అయినా బాధ్యతలు అప్పగించని పంచాయతీ కార్యదర్శి" అన్న కథనం గురువారం నేటిదినపత్రిక సూర్యలో ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఉన్నతాధికారులు గురువారం డిఎల్పిఓ ప్రభు రెడ్డి జీపాలెం పంచాయతీ కార్యాలయం సందర్శించారు. అనంతరం ప్రస్తుత కార్యదర్శిని వివరణ కోరగా నేటికి బాధ్యత అప్పగించలేదని చెప్పడంతో ఘటనకు సంబంధించి బదిలీపై వెళ్లిన అధికారికి చరవాణిలో సంప్రదించగా పంచాయతీలో పనులకు సంబంధించి బిల్లుల విషయమై బాధ్యతలు అప్పగించలేదని సమాధానం ఇవ్వడంతో ఆగ్రహించిన డీఎల్పీఓ ప్రభురెడ్డి శుక్రవారం బాధ్యతలు అప్పగించాలని కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు.


బదిలీ అయినా బాధ్యతలు అప్పగించని
పంచాయతీ కార్యదర్శి
కార్యాలయం చుట్టూ ప్రజలు ప్రదక్షిణలు
ఆడిటింగ్ పేరుతో అర్థగింత ఒకటిన్నర నెలగా ఆడిటింగ్ ఏంటని ప్రజల ప్రశ్నలు
బాధ్యతలు అప్పగించకపోవడంలో ఆంతర్యమేమిటి...?
సాధారణ బదిలీలు భాగంగా జి.పాలెం పంచాయతీ సెక్రటరీగా వచ్చిన అధికారికి నేటికీ పూర్తిస్థాయిలో బాధ్యతలు అప్పగించకుండా ఆడిటింగ్ పేరుతో అడ్డుకుంటున్న వైనం రేణిగుంట మండలం జి.పాలెం పంచాయతీలో చోటు చేసుకుంది.
రేణిగుంట, మేజర్‌న్యూస్:

## గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం :కలెక్టర్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం అనే చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు "లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరంపై" పిసిపిఎన్‌డిటి చట్టంపై కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రా ప్రియేట్ అథారిటీ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం అనే చట్టాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఇందులో ముఖ్యంగా కొన్ని స్కానింగ్ సెంటర్‌ల వారు గర్భిణీకి లింగ నిర్ధారణ చేసి అబార్షన్‌కు కారకులవుతున్నారని దీనిని రూపుమాపేందుకు డెకాయ్ ఆపరేషన్లు తప్పక చేపట్టాలని తెలిపారు.

ఆశా కార్యకర్తలు డెకాయ్ ఆపరేషన్లు ద్వారా లింగనిర్ధారణ చేసినట్లు స్కానింగ్ సెంటర్ల వారిని పట్టిస్తే లక్షరూపాయలు బహుమానం ఇస్తానని, అలా జిల్లాలో ఐదు మందికి ఐదు లక్షలు ఇవ్వడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ఆశా కార్యకర్తలు వినియోగించుకోవాలన్నారు. తద్వారా లింగనిష్పత్తిని సమానం చేద్దామని తెలిపారు. లింగ నిర్ధారణ అనేది చట్టరీత్యా నేరం ప్రభుత్వ ఆదేశాల నిబంధనలకు లోబడి స్కానింగ్ సెంటర్లు నడవాలన్నారు. లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఓ ప్రభావతి దేవి, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్, డిఐఓ డాక్టర్ హనుమంతరావు, డాక్టర్ శిరీషతదితరులు పాల్గొన్నారు.



## చంద్రగిరి నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా లోకేష్ రెడ్డి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్‌గా ఐరాల లోకేష్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం చంద్రగిరి నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా నియ మిస్తూ పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలరెడ్డి ప్రకటించారు. ఐరాల లోకేష్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో గ్రామ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీలో బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో విజయానికి కృషి చేస్తానని తెలిపారు. తనకు కోఆర్డినేటర్గా అవకాశం కల్పించిన పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దొడ్డారెడ్డి రాంభూపాల్ రెడ్డి, చిత్తూరు జిల్లా అధ్యక్షులు పోటుగారి భాస్కర్, తిరుపతి జిల్లా అధ్యక్షులు బాల గురవం బాబు, ఉపాధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, నగర అధ్యక్షుడు గౌడ పేరు చిట్టిబాబు, చిత్తూరు నగర అధ్యక్షులు టిక్కీ రాయల్, పార్టీ పెద్దలందరకు కృతజ్ఞతలు తెలిపారు.



## జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

**పలమనేరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో పలమనేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ ఆదేశాల మేరకు జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలనుపార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూజలు నిర్వహించారు. వైసిపి నాయకులు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నేటి యువతీ యువకులు పయనించాలన్నారు. ఆయన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్వతి చంద్ర, మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి మండి సుధా, కౌన్సిలర్ మురళీకృష్ణ, విశ్వనాథరెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు రఘునాథ్,రాజారెడ్డి, నవీన్, హైదర్, రెడ్డప్ప, మున్సిపల్ వైస్ చైర్మన్ రవి,ఫయాజ్,రహీం ఖాన్, హేమంత్, శ్యాంసుందర్ రాజ్, గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, రామకృష్ణ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా కృషి చేయాలి

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎన్ఫోర్స్మెంట్, అధికారి సుబ్రహ్మణ్యం పలమనేరు ప్రొబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ భాగ్యలక్ష్మి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్నిడ్రగ్స్ రహితగా కృషి చేయాలన్నారు. విద్యార్థిని విద్యార్థులుచెడు అలవాట్లకుదూరంగా ఉండాలన్నారు. మీరు ఇప్పటి నుండే చదువుపై దృష్టి సాధించాలన్నారు. గంజాయి, కొకైన్, హెరాయిన్ వంటి డ్రగ్స్‌కు అలవాటు పడకూడదని తెలిపారు. మీ బంగారు జీవితాలనునాశనం చేసుకోకూడదని తెలిపారు. మీరు ఉద్యోగం సంపాదించిమీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అదేవిధంగా చదువుకున్న కళాశాల కూడా మంచి పేరు తేవాలన్నారు.



## తుఫాన్ హెచ్చరికతో అప్రమత్తమైన రెవెన్యూ

**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట రెవెన్యూ మంత్రాంగం అప్రమత్తం చేశారు. ఇందులో భాగంగా సూళ్లూరుపేట తహసిల్దార్ ఎస్.వి.నరసింహరావు, వి.ఆర్ఓలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతా ల్లో ఉన్న ప్రజలు తుఫాన్ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకుని అందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సూళ్లూరుపేటలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. మత్యకారుల చేపల వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. ఇప్పటికే లోతట్టు ప్రాంతాల ను గుర్తించడం జరిగిందని అన్నారు మరో మూడు రోజుల తుఫాన్ ప్రభావం ఉన్నందున ప్రజలు విపత్తులు సంభవించే పరిస్థితులు వచ్చినపుడు అధికారులకు వెంటనే సమాచారం అందించాలన్నారు.



## ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి

**కుప్పం, మేజర్‌న్యూస్:** సంఘసంస్కర్త, కుల నిర్మూలన పోరాట యోధులు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతిని కుప్పం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.కుప్పం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యరంలో మహాత్మ జ్యోతిరావు పూలే 134 వ వర్ధంతి కార్యక్రమం గురువారం కుప్పం టీడీపి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. కుప్పం నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు,బీసీ సోదరులు ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు జె ఎం సీ మురళి,ప్రధాన కార్యదర్శి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## ఆదిశంకర కళాశాలలో విద్యార్థుల అగచాట్లు

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తం చేస్తున్నారు. అసలే పరీక్షల ఒత్తడిలో విద్యార్థులుంటే కళాశాల యాజమాన్యం నిర్వాహం మరింత ఒత్తిడికి గురిచేస్తున్నట్లు వాపోతున్నారు. వారం రోజులుగా పరీక్ష ఫీజుకు చివరి తేది అంటూ విద్యార్థులు, తల్లిదండ్రులు కళాశాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కళాశాల ఫీయులు అటుంటే లేని వసతి గృహంలో బకాయిలు ఉన్నారంటూ కొందరి సిబ్బంది నిర్వాహం విద్యార్థుల పాలిట శాపంగా మారిఉతోంది. కళశాలలో మొదటి సంవత్సరం తెలియని పరిస్థితుల్లో అక్కడ వసతి గృహాల్లో చేరుతున్న విద్యార్థులు మధ్యలోనే రద్దు చేసుకుని బయట వసతి గృహాల్లోకి వెళల్ఇ పేతున్నారు. అలా వెళ్లే సమయంలో వారి నుంచి లెటర్లు తీసుకుని వసతి గృహంలో అడ్మిషన్లు రద్దు చేయాల్సి ఉంది. అయితే కొందరు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించి అడ్మిషన్లు రద్దు కాలేదంటూ బకాయిలు చూపుతున్నట్లు తెల్సింది. విద్యార్థులు లేఖలు ఇచ్చిన ఇవ్వలేదంటూ బుకాయిస్తూ విద్యార్థులపై బకాయిలు ఉన్నాయి కట్టాల్సిందేనంటూ దబాయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తల్లదండ్రులు కూడ కళాశాల యాజమాన్యం అధ్యాపకులు, కార్యాలయ సిబ్బంది చుట్టూ ప్రదక్షిణలు తప్ప ఉపశమనం ఉండడం లేదని ఆవేదన చెందుతున్నారు. లేని బకాయిలు ఎలా కట్టాలని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా కళాశాల యాజమాన్యం సిబ్బంది నిర్వాహంపై విచారించి తగిన చర్యలు తీసుకుని విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాల్సి ఉంది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు







**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** అనారోగ్య పరిస్థితులతో ఆర్థికంగా సతమతమవుతున్న నలుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.11.50లక్షలు ఆర్థిక సాయం అందించి తానున్నానని భరోసా కల్పించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి మాన వత్వం చాటుకున్నారు. గురువారం రాత్రి నారావారి పల్లె ముఖ్య మంత్రి స్వగృహం నందు ఆర్థిక సమస్యలతో ఆరోగ్య చికిత్సకు ఇబ్బంది పడుతున్న నలుగురికి సిఎం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులను పంపిణీ చేశారు. జే.కుసుమ కుమారి వారి కుమార్తె జట్టి మానస, చంద్రగిరి మండలం చెందిన శేషాపురం వాసి పొదిలి శారద కుమారుడు హర్షవర్ధన్ బాబు, తిరుపతి గ్రామీణ ప్రాంతానికి చెందిన ఆర్.నాగ రాజ, చంద్రగిరి మండలం, చిన్న రామాపురంకు చెందిన టీ.కృష్ణయ్య లకు సీఎంఆర్ఎఫ్ నిధుల కింద అంద జేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జెసి శుభం బన్సల్, స్థానిక చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్థి నాని ఉన్నారు.



## గ్రామీణ వినియోగదారుల సమస్యలను పరిష్కరించండి



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం నియోజకవర్గం నాలుగు మండలాల ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు ఆధార్ అప్డేట్ మరియు విద్యార్థులకు అప్పార్ అప్డేట్ కార్యక్రమంలో బాగంగా ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని బిఎస్ఎన్ఎల్ ఎస్డిఈ కలిసారు. బీఎస్ఎన్ఎల్ వినయోగదారులు ఓటీపి, నెట్‌వర్క్ సమస్యపై జనసేన సమన్వయకర్త నరేష్ బిఎస్ఎన్ఎల్ ఎస్డిఈని కలిసి వినాయోగ దారులు ఎదుర్కొంటున్న సమస్య వివరించి సమస్యను పరిష్కరిం చాలని కోరారు. అధికారులు సానకులంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి నియోజకవర్గంలో వినియోగదారులు ఎక్కడ ఇబ్బంది కలగకుండా ఉండేందుకు తగిన చర్యలు చేపడుతున్నామని తెలియచేశారు.

## మహిళా సాధికారత విద్యను సాధన కోసం పూలే కృషి : విసీ, రిజిస్టర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సమాజంలోని అసమానతులను రూపుమాపి మహిళా సాధికారత, విద్యను అందించేందుకు నిరంతరం కృషి చేసిన గొప్ప సమాజ సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని విసి అప్పారావు, రిజిస్టర్ భూపతి నాయుడు తెలిపారు. పూలే 134 వర్ధంతి వేడుకలను ఆంధ్రప్రదేశ్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పర్చూరు నారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీ సెనైట్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్టర్ ఆచార్య భూపతి నాయుడు విచ్చేసి జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ పూలే లాంటి వ్యక్తులను స్మరించుకోవడం మన పూర్వజన్మ సుకృత మని, పూలేను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ న్యాయ కళాశాల చైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్, పూలేలను ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్తున్నానని, నేటి విద్యార్థులు కూడా పూలే ఆశయాలను కొనసాగించే విధంగా నిరంతరం శ్రమించాలన్నారు. నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం మాట్లాడుతూ తాను ఇదే కళాశాలలో విద్యను అభ్యసించానని, అనేక ఉద్యమాలలో పాల్గొని విద్యారంగ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. దంపురు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ పూలే అనేక అవమానాలు భరించి తన భార్యకు విద్య నేర్పి అనేక మంది మహిళలకు ఆదర్శం అన్నారు. బీసీ సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు బుసగాని లక్ష్మయ్య యాదవ్ మాట్లాడుతూ పూలే చరిత్రను నేటి యువత మరువకూడదు ఆయన రచించిన గులాం గిరి పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదవాల న్నారు. అనంతరం అంబేద్కర్ న్యాయ కళాశాల చైర్మన్ డాక్టర్ తిప్పారెడ్డిని, యూనివర్సిటీ అధికారులు న్యాయ విద్యార్థులు, బీసీ సంఘాల ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, ఉత్తరాది విజయ్, పరిశోధక విద్యార్థి ప్రమోద్ కుమార్, చిరంజీవి, శ్రీనివాసులు, రాజశేఖర్ పాల్గొన్నారు.





## తిరుమల శ్రీవారి ఆలయం ముందు ఫొటో షూట్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి ఆలయం ముందు ఓ నాయకుడికి చెందిన బంధువులు హల్ చల్ చేశారు. తిరుమల శ్రీవారి ఆలయం నుండి ఉదయం బయట కొచ్చిన ఓ నాయకుడుకి చెందిన బంధువు నలుగురు ఫొటోగ్రాఫర్లతో వీడియోలు, ఫొటోలు తీస్తూ హడావుడి చేశారు. స్వామి వారి ఆలయం ముందు మీడియా వారికి సైతం అప్పుడు అప్పుడు నియంత్రణ



పాటించే టీటీడీ విజిలెన్స్ అధికారులు ఇంత జరుగుతున్న ఏమి తెలియనట్టు వ్యవహరించడం గమనార్హం. ఆ నాయకుడి వ్యక్తి గత సిబ్బంది మీడియాపై కూడా దురుసుగా ప్రవర్తించారు. ఇలాంటి ఘటనలు గతంలో చేసిన వైసీపీ నాయకులపై కేసు పెట్టిన టీటీడీ విజిలెన్స్, పోలీసులు ఇలాంటి వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

## ఘనంగా జ్యోతీరావు పూలే వర్ధంతి

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని ఘనంగా



నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలతోపాటు పలు సంఘాలు ఆయన వర్ధంతిని జరుపుకున్నారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యం లో గూడూరు పట్టణంలోని పూలే విగ్రహా నికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ అధ్యక్షు లు ధారా కోటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి అడపాల ప్రసాద్, కమిటీ సభ్యులు సురేష్,వెంకట రమణయ్య, నరసింహులు, చంద్రయ్య, శ్రీనివాసులు, సిపిఎం ప్రాంతీయ ఆర్గనైజర్ జోగి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**బిఎస్‌పి ఆధ్వర్యంలో...** బహుజన సమాజవాది పార్టీ ఆద్వర్యంలో జ్యోతీరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. బిఎస్పి నాయకులు నాశిన భాస్కర్, వెంకటేశ్వర్లు, అంకయ్య తదితరులు పాల్గొన్నారు. ఆయన బహుజనులకు చేసిన సేవలను కొనియాడారు. అదే విధంగా ప్రజా అభ్యుదయ సేవా సమితి కార్యాలయంలోనూ ఘనంగా నిర్వహించారు.

## ఎంపీడీఓ విచారణ



**చిట్టమూరు, మేజర్‌న్యూస్:**మండలంలోని మల్లాం క్షేత్రస్థాయి సహాయకుడు (ఎఫ్ఎ) ఇంగిలాల మస్తానయ్య అవినీతి ఆరోపణ లపై వచ్చిన ఫిర్యాదు మేరకు ఎంపీడీఓ మనోహర్‌గౌడ్ విచారణ చేపట్టారు. గురు వారం మల్లాం సచివాలయంలో ఏపీఓ చెన్నయ్యతో కలిసి విచారణ చేపట్టారు. అనంతరం విచారణ నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలి-హెచ్ఎం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షిం



చాలని పచ్చికాపలం ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు పి.సిద్దయ్య కోరారు. గురువారం పచ్చికాపలం ప్రధాన కూడళ్లో విద్యార్థులచే ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాల ని కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు సిద్దయ్య మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం విపరీతంగా పెరిగి పోతుందని దీంతో విపత్తులను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. పాలిథిన్ కవర్లు పట్టణాలు, గ్రామాల్లో కాకుండా మారుమూల ప్రాంతాల్లో కూడా వీటి దెబ్బలు పెరిగిపోతున్నాయని, వాటిలో ఉన్న వ్యర్థాలు మట్టిలో కలిసి కూలిపోకుండా దుర్గందాన్ని వెదజల్లుతున్నాయన్నారు. హెూటల్ నందు తినే ప్లేట్స్‌పై కవర్లు పెట్టరాదని చెప్పాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలని అరికట్టాలని చెప్తున్నా సీడీపీఓ

**కోట, మేజర్‌న్యూస్:** కోట సిడిపిఓ కార్యాలయంలో మునికుమారి ఆధ్వర్యంలో మీటింగ్ నిర్వహించారు ఆ మీటింగ్‌లో భాగంగా సిడిపిఓ సెక్టర్ బాల్య వివాహం చట్టనిత్త నేరమని తెలిపారు. ఆ మీటింగ్‌లో ఉన్న ప్రతి అంగన్వాడీ టీచర్ ప్రతిజ్ఞ చేసి బాల్య వివాహం ఆపుతా మని తెలిపారు. ఈ కార్యక్రమం ఎప్పుడు నుంచి ఎప్పుడు వరకు జరుగుతుందంటే 25వ తేదీ నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సీడీపీఓ మునికుమారి మాట్లాడుతూ కోట మండలంలో ఉన్న ప్రతి అంగన్వాడీ టీచర్స్‌కు బాల్య వివాహా నికి సంబంధించిన అమ్మాయికి వయసు సుమారు 21 సంవత్సరం ఉండాలన్నారు.



## వేలూరుని పరామర్శించిన పరసా

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని శిరసనంబేడు గ్రామానికి చెందిన తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణారెడ్డి తండ్రి వేలూరు జనార్దన్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు శోక సంద్రంలో ఉన్న వేలూరు కుటుంబ



సభ్యులను తెలుగుదేశంపార్టీ రాష్ట్రఉపాధ్యక్షులు, మాజీమంత్రి డా.పరసారత్నం గురువారం పరామర్శించారు. వేలూరు జనార్దన్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళ్ళు అర్పించారు. అనంతరం వేలూరు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసారు.

## ప్రతి ఒక విద్యార్థి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి :ఎంఈఓ

### మంచి విద్యను అభ్యసించాలంటే ఆరోగ్యవంతంగా ఉండాలి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్



**యాదమరి, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్క విద్యార్థి పరీక్షలు చేయించు కోవాలని యాదమరి మండల విద్యాశాఖ అధికారిని రుక్మిణి పిలుపు నిచ్చారు. గురువారం యాదమరి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ మాట్లాడుతూ ప్రతిఒక్కరు వైద్యపరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవా లని సూచించారు. యాదమరి వైద్యాధికారి డాక్టర్ అనిల్ కుమార్ నాయక్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మంచి విద్యను అభ్య సించాలంటే మొదటగా విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఉండాలని అందుకనే ఈ ఆరోగ్య పరీక్షలు చేస్తున్నట్టు చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాణ్యమైన విద్యుత్‌తో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్యవిషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి ందని దీని ద్వారానే ప్రతి విద్యార్థికి ఆరోగ్య పరీక్షలు చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులు తమకు ఏదైనా ఆరోగ్యపరమైన సమస్యలు ఉంటే ఇలాంటి సమయాల్లో వాటిని చెప్పాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సాధ్యమైతే వైద్యం అందిస్తామని అలా లేని పక్షంలో జిల్లాస్థాయి ఆసుపత్రులకు వారిని పంపి వారి ఆరోగ్యాన్ని బాగు చేసే లాగా చర్యలు తీసుకుంటామని డాక్టర్ అనిల్‌కుమార్ నాయక్ వివరిం చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిహెచ్ఓ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థికి ఈ వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందని తప్పనిసరిగా అందరూ చేయించుకోవాలని సూచిం చారు. యాదమరి ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరి రాజా మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులపై వైద్య ఆరోగ్య శాఖ తీసుకున్న జాగ్రత్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంకా హెల్త్ సూపర్వైజర్లు సెల్వరాని, లక్ష్మీపతి, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## మృతి చెందిన ప్రతి కుటుంబానికి తెదేపా ఆర్థిక సాయం

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని 25వ వార్డు స్థానిక బౌండరీ స్ట్రీట్‌లో సి.రామయ్య అనే వ్యక్తి గురువారం మృతిచెందారు. మృతి చెందిన అతను అప్పటికే తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదులో సభ్య త్వం తీసుకున్నారు. కావున రామయ్య మృతి చెందిన విష యాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు బిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు శంకర్, రమేష్, కుసుమ, సుమిత్ర, దేవి, నాగవేణిలో క్లస్టర్ ఇంచార్జ్ అయిన జిల్లా పార్లమెంటు ఉపాధ్యక్షులు కాజురు బాలాజీకి విషయాన్ని చేరవేశారు. దీంతో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆదేశాల మేరకు హాజరు మృతుని కుటుంబానికి తక్షణసాయంగా తెలుగు దేశంపార్టీ తరపున రూ.10వేలు ఆర్థిక సాయం అందించా రు. ఈ మొత్తాన్ని 25వ వార్డు ఇన్చార్జ్ శంకర్, తెదేపా నాయకుల చేతుల మీదుగా కుటుంబానికి మట్టి ఖర్చుల కింద అందించారు. సభ్యత్వంచేసుకున్న వారందరికి జనవరి ఒకటో తారీకు నుంచి ఇన్సూరెన్స్ అమల్లో ఉంటుందని, సభ్యత్వం చేసుకున్న ప్రతి ఒక్కరికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని నాయకులు తెలిపారు. బాధిత కుటుంబ సభ్యులు పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ గురువారం సభ్యత్వనమోదుకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగం గా మొదట వారు తొట్టం బేడు మండలం పెద్దకన్నలి లో గల శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పెద్దకన్నలిలో



రెడ్డి కులస్తులు వద్ద సభ్యత్వం తీసుకున్నారు. ఈ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చెంచురెడ్డి, కన్నలి గ్రామంలో రెడ్డి సోదరులు, రెడ్డీస్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం గుండేలిగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా జ్యోతిరావు పూలే చిత్ర పటానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. సమాజానికి ఆయన చేసిన సేవలు వక్తలు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముని తిరుమలయ్య, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు బి.చెంచయ్య, గణిత ఉపాధ్యా యులు మునీశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు మస్తాన్ రావు, రమాదేవి, భాస్కరయ్య, శ్రీకర్, జయసింహ, ఢిల్లీ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మాటుమడుగు ఫీడర్లో అనధికార విద్యుత్ కోతలు

**డక్కిలి, మేజర్‌న్యూస్:** మండలంలోని మాటుమడుగు విద్యుత్ ఫీడర్లో అనధికార విద్యుత్ కోతలతో నిమ్మ రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ రైతుల పరిస్తితి కరెంటు పోక ... కాలువ సాగక అన్న చందంగా తయారైంది. ప్రభుత్వం మాత్రం రైతులకు రోజుకు 9 గంటల పాటు నిరంతరాయంగా త్రీ ఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పిస్తుందని ప్రకటించింది. అయితే క్షేత్ర స్తాయిలో అవి అమలకు నొచుకోవడం లేదని పలు గ్రామాల రైతులు వాపోతున్నా రు. మాటుమడుగు ఫీడర్లోని నడింపల్లి, దందవోలు, శ్రీపురం గ్రామాల్లో పరిస్తితి అందుకు బిన్నంగా తయారైందని రైతులు వాపోతున్నారు. ఈ గ్రామాల్లో ఉదయం 8.30 గంటలకు త్రీ ఫేస్ విద్యుత్ ఇచ్చినట్టే ఇచ్చి గంటలో ఐదారు సార్లు ఆపి ఆపి ఇవ్వడం వల్ల కరెంటు వచ్చి కాలువ సాగక ముందే కరెంటు పోడంతో రోజుకి 7 గంటలకు పాటు విద్యుత్ మోటార్లు వద్ద కూర్చొని పడి గాపు లు కాసినా రోజుకి అర్ధ ఎకం కూడా తడవడం లేదని వారు వాపోతు న్నారు. 8-30 గంటల నుంచి మధ్యహ్నాం 3-30 గంటలు మాత్రమే తీఫేస్ విద్యుత్ సరపరా ఇస్తున్నారని అనంతరం ఇవ్వడం లేదని వాపోయారు. ఇచ్చే విద్యుత్ సక్రమంగా ఇచ్చినా పంటలు కాపాడు కోగలమని మద్య మద్యలో కోతలు విదించడంతో నిమ్మ, జీలుగ, పిల్లిపెసర, జనుము వంటి పంటలు ఎండాపోతున్నాయని తెలిపారు. గత మూడు రోజుల నుంచి పరిస్థితి మరి దారుణంగా తయారైంద న్నారు. అదేమని విద్యుత్ అధికారులను ప్రశ్నిస్తే విద్యుత్ లైన్లు ట్రిప్ అవడం వల్ల ఈ పరిస్తితి నెలకొందని అంటున్నారన్నారు.





## ప్రజా సమస్యల పరిష్కారానికి జనవాణి : ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికే జనవాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన జనవాణి ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి అర్జీలు స్వీకరించారు. ఇందులో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొని రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వినతులను స్వీకరించారు. అలాగే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి ఆ సమస్యలను పరిష్కరించాలని కోరారు. శుక్రవారం జరిగే జనవాణి కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలపై వినతులు స్వీకరిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్, నగర అధ్యక్షులు రాజారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, న్యాయవాది గాలి శ్రీనివాసులు, నైనార్ శ్రీనివాస్, రాయల వంశీ, బాబ్జీ, సునీల్ చక్రవర్తి, సాని శ్రీనివాస్, సోమశేఖర్ పాల్గొన్నారు.

# హెచ్ఐవి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

### - జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ప్రజలు హెచ్ఐవి ఎయిడ్స్ పై అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. గురువారం జిల్లా సచివాలయం లోని కలెక్టర్ ఛాంబర్ నందు డిసెంబర్ 1 ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ను పురస్కరించుకొని అందుకు సంబంధించిన గోడ పత్రికలు, బ్యానర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు హెచ్ఐవి, ఎయిడ్స్ పై అప్రమత్తంగా ఉండాలన్నారు. హెచ్ఐవి అనేది హ్యూమన్ ఇమ్యూనో డిఫికెన్సీ వైరస్ కారణంగా వస్తుందని, వాడిన సిరంజిలు తిరిగి పాడినచో,హెచ్ఐవి పాజిటివ్ ఉన్నవారి బ్లడ్ ఇతరులకు ఎక్కించినప్పుడు,పాజిటివ్ ఉన్న తల్లి నుంచి బిడ్డకు సంక్రమిస్తుందని,ఇందుకు నివారణ ఒక్కటే మార్గం అని, అలాగే హెచ్ఐవి వ్యాధిగ్రస్తులతో తిరిగిన,కలిసి భోజనం చేసిన, కరచాలనం చేసిన, వారి పనిముట్లు మనం తాకిన హెచ్ఐవి రాదని హెచ్ఐవి పాజిటివ్ ఉన్న వ్యక్తులకు ఏ ఆర్ టి సెంటర్ ద్వారా ఉచిత మందులతో




ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ జీవితాంతం జీవించవచ్చని తెలిపారు.2030 నాటికి హెచ్ఐవి లేని సమాజ స్థాపనే మన అందరి లక్ష్యమని,ఆ విధంగా ప్రజలందరికీ అవగాహన కల్పించి సమాజ ఆరోగ్యానికి తోడ్పడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతి దేవి,అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట్ ప్రసాద్,వ్యాధి నిరోధక టీకాలు అధికారి డాక్టర్ హనుమంతరావు, ఆర్ బి ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్ శిరీష తదితరులు పాల్గొన్నారు.



## ఏడు గంగమ్మల దేవస్థానంలో మండలాభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ ఏడు గంగమ్మల ఆలయంలో గురువారం ఉదయం మండల అభిషేకం కార్యక్రమాన్ని దేవస్థానం ఉప ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో పౌరోహితులు. అర్చకులు మండల అభిషేకం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించి ఏడు గంగమ్మ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి దీప దూప నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు. దక్షిణామూర్తి. పౌరోహితుడు అర్ధగిరి స్వామి. సూపర్డెంట్ రవి. సబ్ టెంపుల్ ఇన్చార్జి లక్ష్మయ్య. ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నారా రామ్మూర్తి నాయుడికి ఎమ్మెల్యే నివాళి



**గూడూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోదరుడు చంద్రగిరి మాజి ఎంఎల్ఏ నారా రామ్మూర్తినాయుడికి ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ నివాళులు అర్పించారు. గురువారం ఉదయం నారావారిపల్లిలో నిర్వహించిన దశ దిన కర్మలో ఎంఎల్ఏ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పింపి ఆయన సేవలను కొనియాడారు. వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యం ఇవ్వాలని దేవుని ప్రార్థించినట్లు తెలిపారు. అనంతరం విద్యాశాఖ మంత్రి, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కలుసుకున్నారు.

# బోయకొండ గంగమ్మ హుండీ ఆదాయం రూ.69 లక్షలు

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మదేవ స్థానంలో గురువారం జరిగిన యాబై ఏడురోజుల



హుండీ లెక్కింపుకు గాను నగదు రూపం లో అరవై తొమ్మిది లక్షలపదిహేడు వేల నూట ఎనబైఐదు రూపాయలు వచ్చినదని,అలాగే ముప్పై ఎనిమిది గ్రాముల బంగారు,మూడువందల యాబై గ్రాముల వెండి ,సెంట్రల్ బ్యాంకు ఆఫ్ కువైట్ ఆఫ్ దినార్ ఒక నోటు,బ్యాంక్ ఆఫ్ నిగ్గిట్ మలేషియా రిగ్గిట్ ఒక నోటు,బ్యాంక్ ఆఫ్ నిగ్గిట్ మలేషియా యాబై రిగ్గిట్ ఒక నోటు,సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యూ.ఏ.ఈ ఐదు దిరామ్స్ ఒకనోటు,బ్యాంక్ ఆఫ్ జాంబియా టూ కచ్వా ఒకనోటు వచ్చినవని,అలాగే రణబేరి గంగమ్మ దేవస్థానం నందు నలబై ఐదు వేల ఎనిమిది వందల నలబైనాలుగు రూపాయలు వచ్చినదని దేవస్థాన ఉపకమీషనర్, కార్యనిర్వాహణాధికారి జె.ఏకాంబరం తెలియజేశారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం లో ఆలయ ప్రధాన అర్చకులు, మదనపల్లి దేవాదాయ ఇన్స్పెక్టర్ యస్. శశికుమార్, చౌడేపల్లి పోలీసు సిబ్బంది,ఐ.సి.ఐ.సి బ్యాంకు దిగువపల్లి సిబ్బంది. దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

**కోట, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొత్తపట్నం పంచాయతీ యమదిన్నె పాలెం గ్రామంలోని గిరిజన కాలనీలో బుధవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూరీల్లు దగ్ధం కావడంతో.. కట్టుబట్టలు తప్ప ఏమీ మిగలక పోవడంతో స్పందించిన శ్రీ శిరిడి సాయి అక్షయ సేవా సమితి దాతృత్వంతో బాధిత ఈటపాకల రమేష్, కన్నెమ్మలకు బట్టలు,దుప్పట్లు, చీరలు, లుంగీలు, దోమ తెరలు, బియ్యం, నిత్యవసర సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో శిరిడి సాయి అక్షయ సేవా సమితి అధ్యక్షులు అల్లం రమణయ్య, ఆవుల సుబ్బయ్య, పన్నగ సాయి, బాబురావు, చంగల్ రాయులు, కుమారి మస్తానయ్య, రామసుబ్బయ్య, లోకేష్, వెంకయ్య పాల్గొన్నారు.



## జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ డిఎస్పీగా జె.రాంబాబు బాధ్యతలు స్వీకరణ

**చిత్తూరు క్రైమ్, మేజర్ న్యూస్:** టీడీపి కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రాష్ట్రంలో జరిగిన డి.ఎస్పీల సాధారణ బదిలీలో భాగంగా డిజిపి కార్యాలయం, విజయవాడ నందు విధులు నిర్వహిస్తూ చిత్తూరు జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు డిఎస్పీగా బదిలీపై వచ్చి గురువారం ఉదయం తన కార్యాలయములో పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ వి.ఎన్.మణికంఠ చందోలును అయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.







## రామ్మూర్తి నాయుడుకి డాక్టర్ దివాకర్ రెడ్డి ఘన నివాళి

**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లెలో గురువారం జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు దివంగత మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడి పెద్దకర్మ శుభ స్వీకరణలో డాలర్స్ దివాకర్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన నారా వారి పల్లెలోని ముఖ్యమంత్రి నివాసములో సీఎం చంద్రబాబును మంత్రి లోకేష్ ను కుటుంబ సభ్యులను కలిసి సానుభూతిని తెలియజేస్తూ పలు అంశాలపై చర్చించారు.

# బాల్య వివాహరహిత ఆంధ్ర ప్రదేశ్

### - బాల్య వివాహానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ



**పుత్తూరు, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల గోపాలకృష్ణపురం పుత్తూరు మండలం నందు గురువారం విద్యార్థులకు బాల్య వివాహాల రహిత ఆంధ్ర ప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా బాల్య వివాహాల వలన కలిగే నష్టాల గురించి వివరించడం జరిగినది. బాలల విద్య మరియు హక్కులు పరిరక్షణ చేసుకోవాల్సిన అవసరం ఉన్నది బాల్య వివాహాలు చేసుకోకుండా ఈ వయసులో చదువు పైన శ్రద్ధ వహించాలని సూపర్వైజర్ గీతాంజలి విద్యార్థుల కు తెలియజేశారు. ప్రిన్సిపల్ ఎస్ శ్రీదేవి మాట్లాడుతూ బాల్యవివాహాల చేసుకోవడం వలన కుటుంబం మొత్తం పేదరికనికి గురి అవుతుందని దాని వలన సమాజంలో అభివృద్ధి కుంటుపడుతుందని తెలియజేశారు. అనంతరం విద్యార్థినులతో బాల్యవివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మినిస్ట్రువల్ హైజిన్ గురించి విద్యార్థులు తీసుకోవలసిన జాగ్రత్త గురించి ఎం పి హెచ్ లావణ్య మరియు మహేశ్వరి విద్యార్థులకు తెలియజేశారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ చంద్రకళ గురుకులం టీచర్స్ ధనమ్మ, సౌజన్య, భారతి, చిట్టి గాయత్రి, సరళ, కవిత, అంగన్వాడి టీచర్లు వనిత, సుమలత, వజ్రం, కామాక్షి, ధనమ్మ, భాగ్యలక్ష్మి, సుమతి, ఆశా వర్కర్ జ్యోతి పాల్గొన్నారు.

# ప్రభుత్వ యాజమాన్య చమురు సంస్థలు సిఎస్ఆర్ నిధులు ఎక్కడ ఖర్చు చేశాయి

**- వివరాలు ఇవ్వండి**
**- పార్లమెంటులో ఎంపీ మద్దిల గురుమూర్తి**



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ యాజమాన్య చమురు సంస్థలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ ఫండ్ (సిఎస్ఆర్ నిధులు) ఖర్చు చేసిన వివరాలు ఇవ్వండి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిఎస్ఆర్ కింద గత ఐదు సంవత్సరాలతోపాటుగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనుల వివరాలు తెలుపగలరు. ఆంధ్రప్రదేశ్‌లో సిఎస్ఆర్ కింద ఏదైనా ప్రాజెక్ట్ పురోగతిలో ఉందా అలా ఉన్నట్లయితే, దాని వివరాలు తెలుపగలరు అంటూ తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నేడు పార్లమెంటులో ప్రశ్నించారు. అందుకు సమాదానంగా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖా సహాయ మంత్రి సురేష్ గోపి సమాదానం ఇస్తూ ఆయిల్, గ్యాస్ ప్రభుత్వ యాజమాన్య చమురు కంపెనీలు (పి.ఎస్.యులు) కంపెనీల చట్టం, 2013 షెడ్యూల్ ప్రకారం గుర్తించబడిన రంగాలు అయినటువంటి ఆరోగ్య పోషకాహారం, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్య, నైపుణ్యాభివృద్ధి, గ్రామీణాభివృద్ధి, మహిళా సాధికారత, వృద్ధులు వికలాంగుల సంరక్షణ మరియు పర్యావరణంపై ప్రత్యేక దృష్టి సారించి సిఎస్ఆర్ కార్యకలాపాలను చేపట్టాయని తెలియజేసారు. ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదు సంవత్సరాలు, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన సిఎస్ఆర్ కార్యకలాపాలకు సంబందించిన వివరాలు తెలియజేస్తూ 2019-20 సంవత్సరంలో రూ.85.13 కోట్లు కేటాయించగా ఖర్చు చేసిన మొత్తం రూ. 85.26 కోట్లు, 2020-21 సంవత్సరంలో రూ. 31.18 కోట్లు కేటాయించగా ఖర్చు చేసిన మొత్తం రూ. 31.22 కోట్లు, 2021 - 22 సంవత్సరంలో రూ. 27.30 కోట్లు కేటాయించగా ఖర్చు చేసిన మొత్తం రూ. 27.29 కోట్లు, 2022-23 సంవత్సరంలో రూ. 25.55 కోట్లు కేటాయించగా ఖర్చు చేసిన మొత్తం రూ. 25.56 కోట్లు, 2023-24 సంవత్సరంలో రూ. 54.34 కోట్లు కేటాయించగా ఖర్చు చేసిన మొత్తం రూ. 54.04 కోట్లు, 2024-25 ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబందించి రూ. 49.03 కోట్లు కేటాయించగా ఇప్పటి వరకు ఖర్చు చేసిన మొత్తం రూ. 19.12 కోట్లుగా ఉందహాని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిఎస్ఆర్ కార్యక్రమం కింద కొన్ని ప్రాంతాలలో నిర్దిష్ట ప్రాజెక్టులను చేపట్టాయని, అవి అమలులో వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఈ సిఎస్ఆర్ ప్రాజెక్ట్‌లు నిరుపేద పిల్లలకు విద్య, పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించడం, మెరుగైన వైద్య సౌకర్యాల ఏర్పాటు, ఆరోగ్య సదుపాయాలలో రోగనిర్ధారణ పరికరాలు, మొబైల్ మెడికల్ వ్యాన్, స్వచ్ఛ భారత్ అభియాన్‌పై అవగాహన కల్పించే కార్యకలాపాలు, నైపుణ్యాభివృద్ధికి సహకారం వంటి వివిధ విభాగాలను కవర్ చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో సిఎస్ఆర్ కార్యక్రమం కింద ఆయిల్, గ్యాస్ రంగ సంస్థలు 2024-25లో కమ్యూనిటీ సెంటర్ల నిర్మాణం మొదలైన కార్యక్రమాలు కూడా చేపడుతున్నామని వీటికి సంబందించిన సమగ్ర సమాచారం ప్రభుత్వ రంగ ఆయిల్, గ్యాస్ కంపెనీల వెబ్సైటులో నిక్షిప్తం చేయబడ్డాయని ఈ ప్రశ్నకు సమాధానంగా తెలియజేసారు.

# సామాజిక న్యాయం పాటుబడిన వ్యక్తి పూలే

**- బిసిల అభివృద్ధే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యం**
**- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ప్రజలకు సమానత్వం సామాజిక న్యాయం కోసం పాటుబడిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని ఎమ్మెల్యేఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే134వ వర్ధంతి సందర్భంగా బాలాజీ కాలనీలోని పూలే విగ్రహానికి గురువారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బలహీన వర్గాల అభ్యున్నతికి పూలే చివరి వరకు పోరాడారన్నారు. పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. బీసీలను అన్ని విధాలా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు పని చేస్తున్నారన్నారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత బీసీలను అభివృద్ధి చేసి వారికి ఆత్మ గౌరవాన్ని నిలిపారని తెలియజేశారు. అక్కినపల్లి లక్ష్మయ్య, కట్టమంచి చంద్రబాబు, మధు అచ్చారి, జనసేన నాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్, నైనార్ శ్రీనివాసులు, మునస్వామి, రమేష్ నాయుడు, కొండా రాజ మోహన్, రమేష్, బెల్లంకొండ సురేష్ పూలేకి నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



# అసమానతల నిర్మూలనకు పూలే కృషి : సిఎండి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సమాజంలో అసమానతల నిర్మూలనకు మహాత్మా జ్యోతి రావు పూలే ఎనలేని కృషి చేశారని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని గురువారం ఎపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సిఎండి కె.సంతోష రావు ఉద్యోగులతో కలిసి పులి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో స్త్రీలు, నిమ్న కులాల ప్రజలకు ఎదురయ్యే సాంఘిక దుశ్చర్యలపై జ్ఞానోదయాన్ని కల్పించేందుకు ఎనలేని కృషి చేశారన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. భారతదేశంలో ప్రముఖ సంఘ సంస్కర్తలలో ఒకరిగా పూలే గుర్తింపు పొందారని వివరించారు. నేటి సమాజంలోని ప్రతి ఒక్కరూ మహనీయుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, ఫైనాన్స్ వై. లక్ష్మీనరసయ్య, చీఫ్ జనరల్ మేనేజర్లు కెఆర్ఎస్ ధర్మజ్ఞాని, పిహెచ్ జానకిరామ్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ కె.జనార్ధన్ నాయుడు, జనరల్ మేనేజర్లు వెంకట రాజు, ప్రసాద్, రామచంద్ర రావు, శోభావాలంటీనా, కృష్ణా రెడ్డి, మురళి, సురేంద్రరావు, బిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు చలపతి, జగదీష్ పాల్గొన్నారు.



**నేటి దినపత్రిక సూర్య కథనానికి స్పందన**

# గ్రంథాలయంలోని పిచ్చి మొక్కలను తొలగించిన ఎంపీడీఓ

**- హర్షం వ్యక్తం చేసిన మండల ప్రజలు**

**తడ, మేజర్‌న్యూస్:** గురువారం నేటి దినపత్రిక సూర్యలో గ్రంథాలయం మీద వచ్చిన కథనానికి తడ ఎంపీడీవో స్పందించారు .తడ మండలం సముదాయంలోని గ్రంథాలయ కార్యాలయము నందు" పిచ్చి మొక్కలతో విష సర్పాలతో గ్రంథాలయం అనేది కథనాన్ని" నేటి దినపత్రిక సూర్య పత్రికలో ప్రచురితమైన విషయం తెలిసిందే ఈ కథనానికి తడ ఎంపీడీవో ఎన్ విజయ్ కుమార్ స్పందించి యంత్రాలతో పిచ్చి మొక్కలను శుభ్రం చేశారు. దీంతో ఎంపీడీవో కు తడ మండలప్రజలు, నేటి దినపత్రిక సూర్య దినపత్రికకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎల్లప్పుడూ "నేటి దినపత్రిక సూర్య" ప్రజా సమస్యల పట్ల అంకితభావంతో ప్రజల పక్షాన ఇలాగే నిలబడాలని మండల ప్రజలు కోరుకున్నారు.


సూర్య
28 Nov 2024 - Page 5
పిచ్చి మొక్కలు, విష సర్పాల మధ్యలో ప్రభుత్వ గ్రంథాలయం.!



# నడక మార్గంలో అక్రమ దుకాణాలు తొలగించాలి : ఆర్ఆర్ యాదవ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** గత వైసిపి ప్రభుత్వ హయాంలో అలిపిరి నడక మార్గంలో ఏడవ మైలు వద్ద ఫారెస్ట్ అధికారులచే అక్రమంగా నిర్మాణం చేసుకున్న దుకాణాలను తొలగించాలని అఖిల భారతీయ యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆర్.ఆర్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. నారా రామమూర్తి నాయుడు కర్మ క్రియలకు హాజరయ్యేందుకు తిరుపతికి విచ్చేసిన టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ యాదవ్ ను గురువారం ఓ ప్రైవేటు హోటల్లో ఆర్ఆర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. అక్రమంగా నిర్మాణానికి సహకరించిన టిటిడి అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి అందజేశారు. నడకదారిలో దుకాణాల ఏర్పాటుకు టీటీడీ అనుమతి ఇవ్వకుండానే ఫారెస్ట్ అధికారులు వైసీపీ నాయకులతో కుమ్మక్కై అక్రమ దుకాణాలు ఏర్పాటు చేశారన్నారు. వీటి వెనక ఫారెస్టు అధికారుల హస్తం ఉందని, వారికి కావాల్సింది తీసుకొని అక్రమ అనధికార దుకాణాలు ఏర్పాటుకు సహకరించారన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం వీటిపై విచారణ చేపట్టి అక్రమ కట్టడాలను తొలగించాలని డిమాండ్ చేశారు. దీనిపై టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ యాదవ్ స్పందిస్తూ అక్రమ అనధికార దుకాణాలను తొలగించేందుకు టీటీడీ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అనంతరం పల్లా శ్రీనివాస్ యాదవ్ ను ఘనంగా సత్కరించారు.



**శాసన సభ ఉపసభాపతి రఘురామ కృష్ణరాజుకు**

# స్వాగతం పలికిన ఎమ్మెల్యే గురుజాల

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:**నారావారి పల్లెలో గురువారం జరుగు కీ.శే. నారా రామమూర్తి నాయుడు శుభస్వీకరణకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఉపసభాపతి రఘురామ కృష్ణరాజు, రాష్ట్ర మైన్స్ అండ్ జియాలజీ మంత్రి కొల్లు రవీంద్ర కి రేణిగుంట ఎయిర్ పోర్ట్ లో గన్నవరం శాసన సభ్యులు యార్లగడ్డ వెంకట్రావ్ తో కలిసి చిత్తూరు శాసన సభ్యులు గురజాల జగన్ మోహన్ స్వాగతం పలికారు.





## నారా రామ్మూర్తి నాయుడుకి ఎమ్మెల్యే థామస్ నివాళి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్రముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామమూర్తి నాయుడు ఇటీవల మృతి చెందారు. గురువారం నారావారిపల్లెలో రామ్మూర్తి నాయుడు కర్మ క్రియలు జరిగాయి. కర్మ క్రియలకు గంగాధర నెల్లూరు శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్ హాజరయ్యారు. రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం




**పుంగనూరు, మేజర్ న్యూస్:** శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఆధ్వర్యంలో గురువారం బిఎంఎస్ క్లబ్ గ్రౌండ్ నందు పాఠశాల విద్యార్థులచే సేఫ్ ఇండియాలో భాగంగా స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ శ్రీనివాసులు అధ్యక్షత వహించారు వారు మాట్లాడు తుట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పిల్లలు తల్లిదండ్రులు ఒక్కరిని మాత్రమే టూ వీలర్ లో తీసుకువెళ్లాలని స్కూల్ యాజమాన్యం  లైసెన్స్ కలిగిన డ్రైవర్లను మాత్రమే డ్రైవర్లుగా తీసుకోవాలని  అన్నారు ఈ కార్యక్రమంలో చైతన్య స్కూల్ ఏజీఎం సురేష్ మాట్లాడుతూ సేఫ్ఇండియాలో భాగంగా ఈ కార్యక్రమాన్ని విద్యార్థులచే ప్రజలకు అవగాహన కలిగించడానికి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల ద్వారాఅగ్ని ప్రమాదాలు అరికట్టడానికి కావలసిన జాగ్రత్తలు ,ఆడపిల్లలు స్వయ రక్షణ, అత్యవసర ఆరోగ్య నియమాలు గూర్చి విద్యార్థులు వారి ప్రదర్శన ద్వారా  ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీధర్ పుంగనూరు శ్రీ చైతన్య ప్రిన్సిపాల్ మనోజ్ కుమాం, సిబ్బంది పాల్గొన్నారు.

## జోనల్ స్థాయిలో పూతల పట్టు నియోజక వర్గ విద్యార్థుల ప్రభంజనం



**యాదమరి, మేజర్‌న్యూస్:** నాలువడివినల్ స్థాయి ఎని మిది జిల్లాల పోటీల్లో (ఉమ్మడి నాలుగు జిల్లాలు) పూతల పట్టు నియోజక వర్గం చెందిన యాదమరి మండల నుంచి ధనష్(కె.గొల్లపల్లె హైస్కూల్)దేశభక్తి గేయాల ఆలాపనలో మొదటి స్థానం, వరిగపల్లె హైస్కూల్ విద్యార్థి నారాయణకి క్విజ్ పోటిలో ద్వితీయ స్థానం, వ్యాస రచనపోటిలో బంగారుపాళ్యం మండలం మంగలపల్లె హేమశ్రీకి మొదటి స్థానం, డిబేట్‌లో మంగలపల్లె విద్యార్ధి హేమకు ద్వితీయస్థానం, ఐరాల మండలం పైపల్లె హైస్కూల్ విద్యార్థి రోహిత్‌కి డిబేట్ లో మొదటి స్థానం సాధించి, బహుమతులు ప్రభంజనం సృష్టించారు. బహుమతులను ఆర్‌జెడి కడప విద్యాశాఖ అధికారులు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. గైడ్ టీచర్స్  యాదమరి మండల షహనజ్ బేగం, బంగారుపాళ్యం నుంచి అరుణ శివప్రసాద్ పాల్లొన్నారు.  గైడ్ టీచర్స్ కి,విద్యార్దులకు ఉపాధ్యాయ సంఘ నాయకులు,పేరు పేరు  అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో హర్షం వ్యక్తంచేసిన పి.ఆర్.టి.యు. రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కనకాచారి, భాస్కర రెడ్డి, జిల్లా మహిళ నాయకులు హిమబిందు, స్వర్ణలత ఎస్.టి.యు జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి, మండల నాయకులు గుణశేఖర్, శివప్రసాద్, సురేష్ రెడ్డి, విశ్వనాథ్, మోహన్ కుమార్, కాంచన తదితరులు పాల్గొన్నారు.

## ఆహార సంరక్షణపై విద్యార్థులకు అవగాహన




**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ఆహార సంరక్షణ ఫుడ్ ప్రాసెసింగ్ పై అవగాహన నైపుణ్యం కలిగి ఉండాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశులు నాయుడు పేర్కొన్నారు. గురువారం విద్యార్థు లకు సమగ్ర శిక్షణ ఆధ్వర్యంలో టైం సెంటర్ ఫర్ లర్నింగ్ లిమిటెడ్ వారి సౌజన్యంతో ఫుడ్ ప్రాసెసింగ్‌పై వృత్తి విద్యా ఉపాధ్యాయురాలుకే మోహన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆంధ్ర సైసీ రెస్టారెంట్‌కు  వంటల తయారీల పై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. మేజర్ మహీధర్ విద్యార్థులకు చైనీస్,  వంటకాల తయారీపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో వారిలోని నైపుణ్యాలతో వారికి మంచి అవకాశాలు కల్పించవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన ఔషధ అభివృద్ధి సులభం



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** నూతన ఔషధ అభివృద్ధిలో కృత్రిమ మేధకు ప్రాధాన్యం బాగా పెరిగిం దని. తద్వారా ఔషధ అభివృద్ధి సులభతర మవుతుందని ప్రొఫెసర్ రవిశంకర్ అన్నారు. వెంకట్రామా పురం సమీపం లోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాల జెన్‌టి యూనివర్సిటీ అనంతపురం సంయుక్తంగా నిర్వహిస్తున్న 5వ రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో నాలుగవ రోజున రవిశంకర్ హాజరయ్యారు. పద్మావతి పాలిటెక్నిక్ కాలేజ్ సీనియర్ లెక్చరర్ డాక్టర్ గోపీనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని అందుకు అధ్యాపకులు సహకారం అందించాలని తెలిపారు. ఈ ప్రోగ్రాంలో వివిధ కళాశాలల నుండి వచ్చిన అధ్యాపకులు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసన్నరాజు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ జ్యోతి బసిని పాల్గొన్నారు.

# మహిళ పారిశ్రామికవేత్తలకు టెక్నో పై అవగాహన సదస్సు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** మహిళలకు ఆవిష్కరణలు స్టార్టప్ అవకాశాలను ప్రోత్సహించడంలో డిజిటల్ టెక్నాలజీ పాత్రను అన్వేషించే లక్ష్యంతో మహిళా పారిశ్రామికవేత్తలకు టెక్నో పై శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం గురువారం సదస్సుతో అవగాహన కల్పించారు. మహిళా పారిశ్రామికవేత్తలకు సాధికారత కల్పించడంలో శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన విభాగంలలో ఆవిష్కరణ ప్రోత్సహించడం పాత్రపై ఈ కార్యక్రమం దృష్టి సారించింది. శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, టెక్నాలజీ ఔట్‌రీచ్ సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ కోలాబరేషన్, ఉమెన్ ఇన్నోవేషన్ అండ్ ఫెసిలిటేషన్ ఇనిషియేటివ్– డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సంయుక్త చొరవతో జరిగిన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ డా.త్రిప్తా గార్గ్ (సైంటిస్ట్ 'ఇ') వక్తగా హాజరై బిజినెస్ ఇన్నోవేషన్, స్టార్టప్ సక్సెస్ కోసం డిజిటల్ టూల్స్‌ను ఉపయోగించుకోవడం ప్రాముఖ్యతను ప్రస్తావించారు. అలాగే మహిళా వర్సిటీ డబ్ల్యూ బి ఐ ఎఫ్ సీఈఓ ప్రొఫెసర్ వి కళారాణి సాంకేతిక పురోగతి ద్వారా మహిళలకు అందుబాటులో ఉన్న వివిధ వ్యవస్థాపక అంశాలను వివరిస్తూ హైలెట్ చేశారు. ఇంటర్నేషనల్ రిలేషన్స్ డీన్ ప్రొఫెసర్. పి.విజయ లక్ష్మి నేటి వ్యవస్థాపక ల్యాండ్‌స్కేప్‌లో కమ్యూనికేషన్ టెక్నాలజీల పెరుగుతున్న ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. చిత్తూరులోని ఆర్‌కె మోడల్ స్కూల్ డైరెక్టర్ మోటి వేషనల్ స్పీకర్ డాక్టర్ కోమల రవీంద్రన్ మహిళలు తమ వ్యవస్థాపక కలలను కొనసాగించాలని ప్రోత్సహించారు, పునరుద్ధరణ సృజనాత్మకత శక్తిని నొక్కి చెప్పారు. చెన్నైలోని క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవి దుగ్గిరాల ఆరోగ్య రంగంలో తన అనుభవాలను పంచుకున్నారు. డిజిటల్ టెక్నాలజీ హెల్త్‌కేర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో ఎలా విప్లవాత్మకంగా మారింది. వైఫై కోర్ టీమ్ మెంబర్ ప్రొఫెసర్ టి.శోబా రాణి, డిజిటల్ యుగంలో మహిళల నేతృత్వంలోని వ్యాపారాలకు కమ్యూనికేషన్ మీడియా ఎలా మద్దతు ఇవ్వగలదో చర్చించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పి జోష్న, కోఆర్డినేటర్ డాక్టర్ డి సుజాత ఉన్నారు.

## స్కూటర్ని ఢీకొన్న బస్సు ఇద్దరికీ గాయాలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రెడ్డి డాబా సమీపం లో స్కూటర్ని బస్సుఢీకొన్న సంఘటన చోటు చేసుకుంది వివరాల్లోకెళ్తే భీంగనపల్లి పంచాయతీ బోడెవారిపల్లికి చెందిన సురేష్ భార్య భార్గవి(30) అదే గ్రామానికి చెందిన నాగరాజు భార్య నీలావతమ్మ(55) వీరిద్దరూ కలిసి గురువారం ఉదయం 9 గంటల ప్రాంతంలోపుంగనూరుకు స్కూటర్ మీద వస్తుండగా విశ్వభారతి స్కూల్ కు చెందిన బస్సు రెడ్డి డాబా సమీపంలో ఢీకొన్నది గాయపడిన వారిని పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ప్రథమ చికిత్స అనంతరం భార్గవిని  మెరుగైన వైద్యం కోసం మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఎక్సైజ్ శాఖ మెరుపు దాడులు



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట ఎక్సైజ్ శాఖ సి. ఐ. సురేంద్ర ఆధ్వర్యంలో బుదవారం పట్టణ ప్రాంతంలో మెరుపు దాడులు చేశారు. అనంతరం పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో గంజాయి . మద్యం ' విక్రయించి గతంలో పట్టుబడిన పాత నిరస్తులకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా పట్టణంలో ఉన్న వైన్ షాపుల యజమానులకు మీకు ఇచ్చిన సమయం ప్రకారమే షాపులు తెరవాలన్నారు. అంతే కాకుండా బ్రాంది షాపుల ప్రక్కన ఉన్న బంకులో బెల్టు షాపులు తిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని గోకుల కృష్ణ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులకు గంజాయి. మద్యం, డ్రగ్స్ ' లాంటి మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థిని ' విధ్యార్థులు నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మీ తల్లి తండ్రుల మీ ' మీద ఎన్నో ఆశలు పెట్టుకుని మిమ్ములను ప్రయోజకులను చేయాలని మీ మీద ఆశలు పెట్టుకున్న మీ తల్లి తండ్రులకు సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలన్నారు.

## ఎయిడ్స్ వ్యాధిపై విద్యార్థినులకు పోటీలు



**పుత్తూరు, మేజర్‌న్యూస్:**ఎయిడ్స్ వ్యాధికి సంబంధించి చైతన్య కార్యక్రమం గురువారం ప్రభు త్వ డిగ్రీ కళాశాల పుత్తూరులో జరిగింది. డిసెంబర్ ఒకటవ తేదీ ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా కళాశాలలో విద్యార్థిని విద్యార్థినులకు వివిధ అంశాలలో పోటీలను నిర్వహించారు... విద్యార్థులకు చర్చా వేదిక, రంగోలి, పోస్టర్ ప్రదర్శన వ్యాసరచన, మొదలైన అంశాలలో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి మాట్లాడుతూ చిన్న వయసులో దురలవాట్లు కలిగి ఉండడం, అక్రమ లైంగిక సంబంధాలు, కలుషిత రక్త మార్పిడి, మొదలైన దురాలవాట్ల వల్ల ఎయిడ్స్ వ్యాపిస్తుందని తెలిపారు...రెడ్ రిబ్బన్ క్లబ్ డాక్టర్ షర్మిల ఆధ్వర్యంలో ఎయిడ్స్ నివారణ చైతన్య కార్యక్రమాలు జరిగాయి.. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుజనా, డాక్టర్ వరలక్ష్మి, డాక్టర్ గాయత్రి, డాక్టర్ సావిత్రి,  ఎస్ పద్మావతి పాల్గొన్నారు.

## డబ్బులివ్వలేదని స్నేహితున్ని హత్య చేసిన కసాయి స్నేహితుడు

**- డిస్పీ ప్రభాకర్ రెడ్డి**



**వి.కోట, మేజర్‌న్యూస్:** మండలంలోని చింతల ఎల్లాగరం గ్రామానికి చెందిన సర్దార్ అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన నవాజ్ బాషాకి 2021 సంవత్సరాల క్రితం సర్దార్ అనే వ్యక్తి నవాజ్ భాషకు లక్ష రూపాయలు అప్పుగా ఇచ్చినాడు కానీ నవాజ్ భాష కొన్ని ఆర్థిక ఇబ్బందుల వలన తీసుకున్నప్పులు సగభాగం 50 వేల రూపాయలు జమ చేశాడు మిగిలిన డబ్బులు ఇవ్వలేని పరిస్థితులో లేనంతవలన అప్పు చెల్లించలేకపోయాడు కానీ సర్దార్ కుటుంబ సభ్యులు ఎక్కడో కనబడితే అక్కడ నవాజ్ భాషాలు  తిట్టేవాళ్లు అయితే ఈనెల 21వ తేదీన రాత్రి సుమారుగా 8:30  గంటలకు నవాజ్ భాష తీసుకున్న డబ్బులు ఇవ్వలేద ని మామిడి తోటలో ఇద్దరు మధ్య గొడవ జరిగింది ఇదే అదనంగా చూసుకొని  భాషను కాలుతున్న కట్టెతో తలపై గట్టిగా మోదడంతో నవాజ్ బాషా అక్కడకక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతదేహాన్ని సమీపంలో ఉన్న పాలారు నాది దగ్గరకు తీసుకువెళ్లి డ్రిప్ ఇరిగేషన్ ట్యూబ్ లతో వృధా దేహాన్ని కట్టి అక్కడే దట్టమైన నీటి జమ్ము మృగ దేహాన్ని పైకి రాకుండా గట్టిగా కట్టివేశాడు మీడియా సమావేశంలో పలమనేరు డి.ఎస్.పి డి. ప్రభాకర్ రెడ్డి,వి.కోట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్. సోమశేఖర్ రెడ్డి తెలిపారు.గురువారం కేజిఎఫ్ రోడ్‌లో గల హంద్రీనీవా కాలువ దగ్గర ముద్దాయి సర్దార్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు.

## ముమ్మరంగా టీడీపీ సభ్యత నమోదు



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సి పల్ పరిధిలో ఉన్న 25,26 వార్డు లలో సభ్యులు స్వంచందంగా వారం తక వారే  తెలుగు దేశంపార్టీలో సభ్యత నమోదు చేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమా నులు సంతొషం వ్యక్తం చేశారు.

## స్తంభాన్ని ఢీకొన్న నారాయణ స్కూల్ బస్సు




**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని నారాయణ ప్రైవేట్ స్కూల్ బస్సు గురువారం సాయంత్రం కరెంటు స్తంభాన్ని ఢీకొన్నది. పుంగ నూరు నుండి రామసముద్రం వైపు విద్యార్థులను తీసుకుని వెళ్లే బస్సు ఏటవాకిలి పంచాయతీలోని ప్రసన్నయ్యగారి పల్లి గ్రామం వద్ద కరెంటు స్తంభాన్ని  ఢీకొన్నది స్తంభం వంగి బస్సుకు ఆనుకొన్నది పిల్లలు భయభ్రాంతులకు గురై  అరవడంతో గ్రామ ప్రజలు అక్కడికి చేరుకున్నారు కానీ  విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

## జ్యోతిరావు పూలేకి బీజేపీ నివాళి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సామాజిక ఉద్యమకారులు, మహిళల విద్య కోసం, పేదల హక్కుల కోసం, వారి సాధికారత కోసం పూలే తినలేని కృషి చేశారని బిజెపి నాయకులు గోపీ నాథ్ రెడ్డి అన్నారు. జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా బాలాజీ కాలనిలోని అయన విగ్రహానికి బీజేపీ నాయకులు గుండాల గోపినాధ్ రెడ్డి సుబ్రహ్మణ్యంయాదవ్, చంద్రబాబుయాదవ్ ఆధ్వర్యంలో పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంటరానితనాన్ని రూపుమాపటం కోసం ఎనలేని కృషి చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుబ్బు యాదవ్, సవిత, టి.సుబ్రహ్మణ్యం రెడ్డి, దీపక్ యాదవ్, హనుమంతరావు, విజయ భాస్కర్ రెడ్డి కస్పా పద్మనాభన్ పాల్గొన్నారు.



## పూలే ఆశయాలు కాంగ్రెస్‌తోనే సాధ్యం




**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** సామాజిక న్యాయంతో పాటు సమానత్వం కోసం నిరంతరం పాటుబడిన మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కాంగ్రెస్ కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు అన్నారు. పూలే 134వ వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గురువారం బాలాజీ కాలనీలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ అంటరానితనం రూపుమాపడం కోసం పూలే ఒంటరిగా పోరాటం చేశారని, ఆయన స్ఫూర్తితో నేడు కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల సంక్షేమభివృద్ధికి అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. పిసిసి ఉపాధ్యక్షుడు రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ బలహీన వర్గాల అభ్యున్నతి కోసం చివరి వరకు పోరాడిన యోధుడు పూలే అని కొనియాడారు. నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాంగాటి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నేటి పాలకులు పూలే ఆశయాల సాధనకు కృషి చేస్తామని చెబుతూ దగా చేస్తున్నారని మండిపడ్డారు. ఏఐసీసీ బీసీ సెల్ కోఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, సుప్రజ, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఐరాల లోకేష్ రెడ్డి, నరేంద్ర, కలందర్, స్వరూప్ నాయక్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మల్లికార్జున, శివ బాలాజీ పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతి రావు పూలే వర్ధంతి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని టిఎంవి కండ్రిగ గ్రామంలో బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సామాజిక ఉద్యమకారుడు మహాత్మ జ్యోతిరావుపులే వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు ఘనంగా నివాళ్లు అర్పించిన ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగల్ బాలాజి ప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీ ల హక్కులకోసం మనమంత పోరాడాలని పిలుపునిచ్చారు. బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని, భారత ప్రథమ సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.



మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

## పారిశుద్ధ్య కార్మికుడి మృతికి సంతాపం



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** నగర పాలక సంస్థ పరిధిలో ఆప్కాస్ ద్వారా విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికుడు వినోద్ మృతిపై నగర మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ సంతాపం వ్యక్తం చేశారు. గురువారం హైరోడ్డు మున్సిపల్ లైన్ లోని గృహానికి వెళ్లి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ నుండి మట్టి ఖర్చులు రూ.15 వేలు కుటుంబ సభ్యులకు అందించారు. ఎంహెచ్వో డా.లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ లోకానాథం, నగరపాలక ఉద్యోగులు మృతుడికి నివాళులు అర్పించారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసం సందర్భంగా కార్తీక వన భోజనాలను దేవస్థానం అనుబంధమైన భరద్వాజ తీర్థంలో గంగా సదన్ వద్ద కార్తీక వన భోజనాలను దేవస్థానం కార్య నిర్వాణాధికారి టి. బాపిరెడ్డి దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది దేవస్థానంలో అన్ని శాఖ అధికారులు వారి కుటుంబ సభ్యులు పట్టణ పట్టణ ప్రముఖులు. ప్రజలు. భక్తులు కార్తీక వరభోజనాల్లో పాల్గొన్నారు.





## మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు చిరస్మరణీయం, ఆదర్శనియం

### –ఎమ్మెల్సీ సిపాయి, మేయర్ డాక్టర్ శిరీష

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే134 వర్ధంతి సందర్భంగా గురువారం ఉదయం తిరుపతి బాలాజీ కాలనీ కూడలిలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, బీ.సి. సంఘర్షణ సమితి సభ్యులు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి, సమసమాజ స్థాపనకోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని తెలియజేశారు. సమాజంలోని అట్టడుగు జనావాళి అభ్యున్నతికి కోరకు ఏకైక ధ్యేయంగా పనిచేసిన నిరాడంబర జీవితాన్ని గడిపారు పూలే, అహంకారం, ఆధిపత్యం, అజ్ఞానం, అంధకారం అంటే జ్యోతిరావు పూలే అందర్నీ ఆనందాన్ని కోరుకున్న ఆశావాది పూలే అని కొనియాడారు. ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహాత్మ జ్యోతి పూలే సేవలు చిరస్మరణీయం ఆదర్శనీయం తెలియజేశారు. మహాత్మ జ్యోతిరావు పూలే అవిశ్రాంతంగా పోరాటం చేశాడు. మమతానురాగాల మహనీయ సమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేశాడని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, బీసీ సంఘర్షణ సమితి సభ్యులు లక్ష్మయ్య యాదవ్, సాకం ప్రభాకర్, అశోక్ సామ్రాట్ యాదవ్, కేబుల్ రమణ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



## సంఘసంస్కర్త పూలే : వీసీ అప్పారావు

### - అణగారిన వర్గాల ఆశాజ్యోతి పూలే : రిజిస్ట్రార్ భూపతి నాయుడు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సమసమాజ స్థాపన కోసం నిరంతరం కృషి చేసిన సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని వర్సిటీ ఉపకులపతి ఆచార్య సిహెచ్ అప్పారావు తెలిపారు. అణగారిన వర్గాల్లో



అంటరానితనం రూపుమాపి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా జ్యోతిరావు పూలే నిలిచారని రిజిస్ట్రార్ ఆచార్య మాదాల భూపతి నాయుడు అన్నారు. యూనివర్సిటీ లో పూలే వర్ధింతి ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విసి అప్పారావు, రిజిస్ట్రర్ భూపతి నాయుడు హాజరై అధికారులు, విద్యార్థులతో కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజంలో సామాజిక వ్యవస్థను తెలుసుకోవడమే కాక నిమ్న వర్గాలతో పాటు మహిళలకు విద్యను అందించాలని ప్రత్యేక పాఠశాలను ప్రారంభించిన గొప్ప మహనీయుడు జ్యోతిరావు పూలే అని తెలియజేశారు. జాతీయ ఓబీసీ ఫోరం సభ్యుడు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.పాకనాటి హరికృష్ణ, వర్సిటీ ఇంజనీర్ తాండవ కృష్ణ, ఆచార్య చంద్రశేఖరయ్య, కల్చరల్ కోఆర్డినేటర్ డా.పత్తిపాటి వివేక్, అధ్యాపకులు డా.రంగనాథ్, డా.వేణు, డా. చంద్రప్రకాష్ , డా.గట్టు రంజిత్, నాదముని రెడ్డి, శివాని, రూపేష్, చిన్న మురారి, విజయ్ నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ప్రతిఇంటకీ మరుగుదొడ్డి ఉండాలి.. వాటిని ఉపయోగించాలి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పంచా యతీల్లోని ప్రతి ఇంటికి మరుగు దొడ్లు ఏర్పాటు చేసుకోవాలని, వాటిని పరిశుభ్రంగా ఉపయో గించుకోవాలని ఆర్ డబ్ల్యుఎస్ఐ సిఈ అధికారిని శాంతి అన్నారు. గురువారం పెనుమూరులో మరుగుదొడ్ల వినియోగంపై విద్యార్థులచే అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి పెనుమూరు పురవీధుల్లో ర్యాలీ చేపట్టారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో మానవహారం ఏర్పడి మరుగుదొడ్ల నిర్వహణపై పరిశుభ్రమైన ఆరోగ్యం పై ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బహిరంగ మల విసర్జన సామాజిక దురాచారమని, సమాజం మంచి పర్యావరణం, ఆరోగ్యాన్ని కాపాడేందుకు వాటిని నివారించాలని అన్నారు. అలాగే పర్యావరణం కోల్పోవడంతో పాటు నీటి వనరులు కలుషితమై వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. మరుగుదొడ్లను సామాజిక గౌరవం కోసం ఉపయోగించాలి, ఆడపిల్లలు, మహిళలు మరుగుదొడ్లను ఉపయోగించడం సురక్షితమని అన్నారు. మరుగుదొడ్ల లీకేజీలను అరికట్టడంతో పాటు కొత్త మరుగుదొడ్ల మంజూరుకు గ్రామీణ నీటి సరఫరా విభాగం బాధ్యత తీసుకుంటుందని చెప్పారు. మరుగుదొడ్డి నిర్వహణ అనంతరం చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ ప్రక్రియను క్రమం తప్పకుండా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశులు నాయుడు, మండల కోఆర్డినేటర్ మోతిలాల్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







## ఎర్రమ్మచెరువు కాలనీలో గ్రామసభ

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని పెదకాపల్లి గ్రామపంచాయతీ ఎర్రమ్మ చెరువు ఎస్టి కాలనీలో స్థానిక సర్పంచ్ చంద్ర మోహన్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామ సభలో అటవీ హక్కుల కమిటీ ఛైర్మన్ వారి అధ్యక్షతన 15 మంది సభ్యులతో గ్రామ కమిటీ ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులు, అటవీ అధికారులు కలసి జాయింట్ సర్వే చేయుటకు ప్రతిపాదించారు.

## ఆదర్శప్రాయుడు జ్యోతిబా పూలే : మాజీ ఎమ్మెల్యే కిలివేటి

**నాయుడుపేట టౌన్, మేజర్ న్యూస్:** మహాత్మా జ్యోతిబాపూలే జీవితం ఆదర్శనీయమని, ఆయన ఆదర్శాలు, ఆశయ సాధనకు నేటి యువత నడుచుకోవాలని బహుజనలకు విద్యనందించి వారి జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు జ్యోతిబా పూలే అని మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. పూలే వర్ధంతిని పురస్కరించుకుని నాయుడుపేటలో జ్యోతిరావ్, సావిత్రి బాయి పూలేల విగ్రహాలకు పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయనమాట్లాడుతూ అణగారిన వర్గాల ప్రజలకు విద్యాబోధన చేసిన మహనీయుడు జ్యోతిబాపూలే అశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ యాదవ్, ఏఎంసీ మాజీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, మాజీ ఎన్డీసీసీబీ డైరెక్టర్ కలికి మాధవరెడ్డి, పలువురు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



# పద్మావతి అమ్మవారికి మంత్రి పట్టువస్త్రాల సమర్పణ



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని గురువారం రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయానికి చేరుకున్న మంత్రివర్యులకు టిటిడి ఈఓ శ్యామల రావు, జేఈవోలు వీరబ్రహ్మం, గౌతమి, సివి అండ్ ఎస్వో శ్రీధర్, ఆలయ అర్చకులు, అధి కారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనా నంతరం ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం తన పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్టు చెప్పారు. ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరిలో ఒకరిగా అమ్మవారి దర్శనం చేసుకునే నేను, పట్టు వస్త్రాలు సమర్పించే ఘటనలను టీవీల్లో చూడడం, పత్రికల్లో చదవడమో చూశా, ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం తరుపున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించే అవకాశం రావడం తల్లిదండ్రుల పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నా, ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకుడికి రుణపడి ఉన్నానని అన్నారు, గురువారం రోజున తిరుమలలో శ్రీవారి నేత్ర దర్శనం చేసుకోవడం, అదే రోజున పద్మావతీ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనందంగా ఉందన్నారు. సిఎం చంద్రబాబు ఆలోచనల మేరకు రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో మెరుగైన మార్పులు తీసువచ్చేలా చర్యలు చేపట్టామని మీడియాతో మాట్లాడారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల కోసం టీటీడీ అన్ని వసతులు కల్పించిందన్నారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి సస్యశ్యామలంగా ఉండాలని, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, విజివో సదాలక్ష్మి, ఏవీఎస్వో వై.సతీష్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





# చెత్త తరలింపు కేంద్రాన్ని కమిషనర్ పరిశీలన



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నగరంలో ఉత్పత్తి అయ్యే చెత్తను తరలించేందుకు ఏర్పాటు చేసిన చెత్త తరలింపు కేంద్రాన్ని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య గురువారం తనిఖీ చేసారు. నగరంలో ఇంటింటి నుండి సేకరించిన చెత్తను తరలించేందుకు న్యూ బాలాజి కాలని, వినాయక సాగర్ వద్ద చెత్త తరలింపు కేంద్రాలను (గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్) ఏర్పాటు చేశారు. వినాయక సాగర్ వద్ద ఉన్న కేంద్రాన్ని గురువారం కమిషనర్ ఇంజినీరింగ్, హెల్త్ అధికారులతో కలసి పరిశీలించారు. ఎన్ని వాహనాలు వస్తున్నాయి? ఒక్కో వాహనంలో ఎంత చెత్త వస్తోంది? వాహనాల కండిషన్ తదితర విషయాలను పరిశీలించారు. డ్రైవర్లు, సిబ్బంది హాజరు నమోదు, వాహనాల రాకపోకలు రిజిస్టర్‌ను పరిశీలించారు. అంతక ముందు నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో సమావేశమై రెండు కేంద్రాల్లో ఎన్ని వాహనాలు ఉన్నాయి? తూకివాకం వద్ద గల చెత్త నిర్వహణ కేంద్రానికి రోజూ ఎంత చెత్త తరలిస్తున్నారు, అక్కడ ప్లాంట్స్ నిర్వహణ తదితర విషయాలపై సమీక్షించారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇంటింటి చెత్త సేకరణ పక్కగా చేయాలన్నారు. ప్రతి వీధికి వెళ్లే వాహనాలు నిర్దిష్ట సమయంలో వెళ్లేలా ప్రణాళికలు సిద్ధం చేసి, వాహనాలు ఎక్కడెక్కడ వెళుతున్నాయో తెలుసుకునేలా జి.పి.ఎస్. సిస్టమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎక్కడైనా వాహనం మరమ్మత్తులకు గురైతే వెంటనే మరో వాహనం వెళ్లేలా చూడాలని అన్నారు. అలాగే చెత్త తరలింపు కేంద్రానికి వచ్చే వాహనాల్లో ఎంత చెత్త వస్తోంది, అక్కడ నుండి తూకివాకం కేంద్రానికి కాప్సుల్స్‌లో ఎంత తరలిస్తున్నారనేది పక్కగా కంప్యూటర్ లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. హెల్త్, ఇంజినీరింగ్ అధికారులు సమన్వయం చేసుకుని చెత్తతరలింపు, నిర్వహణ పక్కగా జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్‌తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, డిఈలు, తదితరులు ఉన్నారు.



# శ్రీవారిని దర్శించుకున్న దేవదాయ శాఖ మంత్రి ఆనం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని ఏపీ దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, వాసంశెట్టి సుభాష్ దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల మంత్రి మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో ఎలాంటి వివాదం లేకుండా సామాన్య భక్తులకు దర్శన భాగ్యం కల్పించేలా టీటీడీ చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రసాదాల తయారీ ఉన్నతంగా, నాణ్యతగా ఉన్నాయన్నారు. పాలకమండలి చాలాబాగా పనిచేస్తుందని భక్తులు కొనియాడుతున్నారని తెలిపారు. గతంలో కంప్లైంట్ బుక్ లేదని ప్రస్తుత పాలకమండలి కంప్లైంట్ బుక్ తీసుకొచ్చారని అన్నారు. ముఖ్యమంత్రి ఆలోచన విధానాన్ని



నడిపించే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నైవేద్య సమర్పణలో కూడా ఎలాంటి తప్పిదాలు జరుగకుండా ప్రత్యేక దృష్టి సారించామన్నారు. నాలుగు మాసాల్లోనే చాలా మార్పు వచ్చిందన్నారు. భవిష్యత్ లో ప్రతి మాసం తిరుమలకు వచ్చి సౌకర్యాలను పర్యవేక్షిస్తామని తెలియజేశారు. దూపదీప నైవేద్య కార్యక్రమాన్ని 10 వేల రూపాయలకు పెంచి అన్ని ఆలయాలు ఇవనున్నామన్నారు. మొదటి విడతలో 5400 ఆలయాలను రెన్యువల్ చేశామని చెప్పిన ఆయన కొత్త ఆలయాలకు సైతం ఇవ్వడానికి చర్యలు తీసుకుంటూ వస్తున్నామన్నారు.స్ర్యూటీని పూర్తయ్యాక ఇతర ఆయాలకు దూపదీప నైవేద్యాలకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. తిరుమల వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయడానికే మఠాలకు తిరుమలలో స్థలాలు కేటాయింపు చేసినట్లు చెప్పారు. గత ఐదేళ్ల కాలంలో ఈ అంశాన్ని పట్టించుకునే వారే లేకపోయారని కొత్త పాలకమండలి ఈ పీఠాలు, మఠాలపై దృష్టి పెట్టారని, వ్యాపార ధోరణిలో పనిచేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడు కర్మక్రియల్లో పలువురు నివాళులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** గురువారం ఉదయం నారావారి పల్లి గ్రామంలో చంద్రగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తినాయుడు కర్మక్రియల అనంతరం నారా రామ్మూర్తి నాయుడు చిత్ర పటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళులర్పించారు. సీఎంతో పాటు డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణమరాజు, మంత్రులు నారా లోకేష్, కె.అచ్చెన్నాయుడు, అనగాని సత్యప్రసాద్, బి.సి.జనార్దన్‌రెడ్డి, కొల్లురవీంద్ర, నిమ్మల రామానాయుడు, రామ్ ప్రసాద్ రెడ్డి, వి.అనిత, ఎస్.సవిత, వాసంశెట్టి సుభాష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, ఎమ్మెల్సీలు కంచర్ల శ్రీకాంత్, సిపాయి సుబ్రహ్మణ్యం, ఎమ్మెల్యేలు ఎన్.అమరనాథ్ రెడ్డి, ఎన్.కిషోర్ కుమార్ రెడ్డి, కె.మురళీమోహన్, పులివర్తి నాని, కె.ఆదిమూలం, గాలిభానుప్రకాష్, గురజాల జగన్మోహన్, బొజ్జల సుధీర్ రెడ్డి, షాజహాన్ బాషా, దూళిపాళ్ళ నరేంద్ర, నెలవల విజయశ్రీ, వి.యం.థామస్, కె.శ్రీనివాసులు, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, మాజీమంత్రి నిమ్మకాయల చిన్న రాజప్ప, ఉమా మహేశ్వర రావు, మాజీ ఎమ్మెల్సీలు బుద్దా వెంకన్న, రాజసింహులు (దొరబాబు) మాజీ ఎమ్మెల్యేలు సి.కె.జయ చంద్రారెడ్డి (సికెబాబు), ఏఎస్. మనోహర్, సుగుణమ్మ, నెలవల సుబ్రహ్మణ్యం, కడప జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి,టిటిడి బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, శ్యాప్ చైర్మన్ రవి నాయుడు, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


















## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో తిరుపతి జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**చంద్రగిరి నియోజకవర్గం :**
1.చంద్రగిరి, 2.పాకాల, 3.చిన్న గొట్టికల్లు, 4.ఎర్రవారి పాలెం

**వెంకటగిరి నియోజకవర్గం :**
1. బాలాయపల్లి

**సత్యవేడు నియోజకవర్గం :**
1.సత్యవేడు, 2. బి.ఎన్.కండ్రిగ, 3. నాగలాపురం, 4. పిచ్చాటూరు, 5. నారాయణవనం

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## పేరెంట్ టీచర్స్ సమావేశాలను పకడ్బందీగా నిర్వహించాలి

**చిట్టమూరు మేజర్ న్యూస్:** డిసెంబర్ 7వ తేదీన మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాన్ని పక్కా ప్రణాళికతో పకడ్బందీగా నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి 2 కెవి ప్రసాద్ ప్రధానోపాధ్యాయు లకు



వివరించారు. బుధ వారం మండలంలోని గణపర్తి మార్కండేయ నాయుడు ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్స్ టీచర్ సన్నాహక సమావేశాన్ని ఉపాధ్యాయు లతో నిర్వహించి,దిశా నిర్దేశం చేశారు. ఎంఈఓ 2 కెవి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో మనోహర్ గౌడ్,తహసిల్దార్ ఐవి ప్రసాద్,పలువురు మాట్లాడారు. పలు సూచనలు,సలహాలు అందజేశారు.డిసెంబర్ 7న ప్రతి పాఠశాలలో పిల్లల బంగారు భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు అనే నినాదంతో ఫ్లెక్సీలు తయారు చేసి ప్రదర్శించాలన్నారు. పాఠశాల గదులతో పాటు పరిసర ప్రాంతాల్లో 100 శాతం పారిశుద్ధ్య పనులు చేపట్టి, స్థానికంగా లభ్యమయ్యే పుష్పాలతో పాఠశాలలను సుందరీకరించాలన్నారు.తరగతి గదుల్లోని బోర్డులపై చక్కటి కొటేషన్లు విద్యార్థులతో రాయించాలన్నారు.పిల్లలు ఎలా చదువుతున్నారు, తోటి విద్యార్థులతో ఎలా ఉంటున్నారన్న విషయాల తోపాటు సెల్ ఫోన్ ల వినియోగాన్ని తగ్గించి,వారి భవిష్యత్తుకు ఉపయోగపడే ప్రసంగాలు ఉండాలన్నారు.సమావేశంలో వార్షిక పాఠ్యప్రణాళికతో పాటు పోటీ పరీక్షలకు అవసరమయ్యే అదనపు ప్రణాళికపై కూడా చర్చా గోష్ఠులు జరపాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు,పాఠశాల ఉపాధ్యాయుల మధ్య సత్సంబంధాలు కొనసాగాలా మెలగాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా నిర్వహించా లన్న ఎంఈఓ కెవి ప్రసాద్ షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలను నిర్వహించి,విజయవంతం చేయాలన్నారు.

## ఘనంగా జ్యోతిరావుపూలే వర్ధంతి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి తెలుగుదేశం కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకులు ఉమేష్, ఎన్ సుబ్రహ్మణ్యం. పేట బాలాజీ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జ్యోతిరావుపూలే వర్ధంతి నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు జ్యోతిరావుపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకు. బడుగ. బలహీన వర్గాలకు విద్యను అందిస్తూ అన్నిట్లో సమాన హక్కుల కోసం పోరాడిన పూలే ఆశయ సాధనలో అందరం నడుద్దామన్నారు. బడుగు. బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని. భారత ప్రథమ సామాజికతత్వవేత్త. ఉద్యమకారుడు. సంఘ సేవకుడు మహాత్మా జ్యోతిరావుపూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతి రావ్ పూలే వర్ధంతి



**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతి రావ్ పూలే 134 వ వర్ధంతిని మండలంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం, అన్ని కుల సంఘాలు, ఆటో యునియన్ నాయకులు, మైనార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రొంపిచెర్ల బస్టాండ్ ఆవరణలోని డాక్టర్ బీ. ఆర్. అంబేద్కర్ విగ్రహం దగ్గర జ్యోతి రావ్ పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బీసీ, బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేసిన మహాత్మా జ్యోతి రావ్ పూలే గురించి పలువురు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతి రావ్ పూలే అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. పేదల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. స్త్రీ విద్య, సతీ సహగమనం, అంటరాని తనం, బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమాలతో పేదరికాన్ని నిర్మూలించడానికి ముందు వున్నారని అన్నారు. 1873 లో సత్య శోధక సమాజ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మానవ హక్కుల కోసం ఉద్యమించారని అన్నారు. కుల, మత, బేధ, వర్ణ వర్గాలు లేకుండా ప్రతి ఒక్కరూ అభివృద్ధి చెందాలని కోరిన మహనీయుడని అన్నారు. జోహార్ మహాత్మా జ్యోతి రావ్ పూలే జోహార్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర పాలఏకిరి సంఘం కన్వీనర్ శివ ప్రసాద్ నాయుడు, బీసీ సంఘం అధికార ప్రతినిధి బంగారు నారాయణ స్వామి, విద్యావేత్త రఘునాథ్, రాష్ట్ర బీసీ నాయకులు పురం మల్లయ్య, బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు నూరేషా, బీసీ నాయకులు రాజేంద్ర నాయుని వారు, చంద్ర శేఖర్, ఎమ్మార్పీఎస్ నాయకులు బండపల్లి సుభాష్, కత్తి ఓబులేసు, జల్లు గిరిబాబు, ఓబులేసు, వెంకట్రామణ, నరేష్ వడ్డెర, గంట పార చరణ్, బాలాజీ, కుల సంఘాల నాయకులు ముని కృష్ణ, వెంకట ముని, చెంగల్ రెడ్డి, ఆటో యూనియన్ నాయకులు ద్వారక, రఫీ, సైఫుల్లా ఖాన్, సమీవుల్లా, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు : డిఎస్‌పి



**పలమనేరు మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు గురువారం ఉదయం విద్యార్థిని విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సును పలమనేరు సబ్ డివిజన్ డిఎస్పి ప్రభాకర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వివిధ ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలకు వెళ్లే విద్యార్థిని విద్యార్థులు రోడ్డుపై వెళ్లేటప్పుడు హెల్మెంట్ ద్విచక్ర వాహనానికి సంబంధించిన రికార్డులు లైసెన్స్ సక్రమంగా ఉండాలన్నారు. అదేవిధంగా గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకూడదన్నారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్ వంటిపై అవగాహన కల్పించారు. అదేవిధంగాసైబర్ క్రైమ్ వంటి పై కూడా విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రధానంగారోడ్డుపై వెళ్లేటప్పుడు రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. ద్విచక్ర వాహనంపై వెళ్లేటప్పుడు వేగంగా వెళ్ళకూడదు అన్నారు. విద్యార్థి దశలోనే బాగా చదువుకొని ఉన్నత చదువులకు వెళ్లాలన్నారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, గంగవరం సీఐ ప్రసాద్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే

**కోట, మేజర్‌న్యూస్:** మండలంలో బడుగు, బలహీన వర్గాల సమానత్వం కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయుడు సామజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు పేర్కొన్నారు. తిరుపతి జిల్లా కోట పట్టణంలోని సిద్ధార్ధ కాంప్లెక్స్ లో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి నెల్లూరు జిల్లా ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి అధ్యక్షులు మీజుర్ మాధవ్ మాట్లాడుతూ.. భారతీయ సమాజం కోసం మహాత్మా జ్యోతిరావు పూలేదంపతులు చేసిన సేవలను స్మరించుకున్నారు. మహిళా సాధికారిత ఉద్యమాలకు పూలే ఆద్యుడని, మహిళల అభ్యున్నతికి ఆయన ఎనలేని సేవలు చేశారన్నారు. నిరక్షరాస్యత నిర్మూలన, మహిళలపై జరుగుతున్న సామాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. తన సతీమణి సావిత్రీబాయి పూలేను చదివించడంతోపాటు ఆమెను ఉపాధ్యాయురాలిగా చేశారన్నారు. పాఠశాలను స్థాపించడంతోపాటు మహిళలకు విద్యను అందించి ఉన్నతంగా తీర్చిదిద్దారన్నారు. స్త్రీ విముక్తి కోసం ఆయన రాసిన రచనలు, వ్యాసాలు ఎంతో ఉత్తేజపరిచాయన్నారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది జ్యోతిరావు పూలే గారి వర్ధంతి సందర్భంగా వారి సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని ఆయన అన్నారు. సమసమాజ స్థాపనకై అహర్నిశలు కృషి చేసిన జ్యోతిరావ్ పూలే మహనీయుడని కీర్తించారు. కుల, లింగ వివక్షతకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన అందరికీ విద్యనందించాలనే సదుద్దేశ్యంతో ఉద్యమం చేపట్టి ఆదర్శ ప్రాయుడిగా నిలిచారని కొనియాడారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి గౌరవ సలహాదారులు టీచర్ వెంకటరమణయ్య, సహాయ కార్యదర్శి పనబాక హేమంత్ గని లు మాట్లాడుతూ.. అంటరానితనం, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా జీవితాంతం అలుపెరగని పోరాటం చేసిన సంఘ సంస్కర్త, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహిళా విద్యాభివద్ధికి కృషిచేసిన స్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే అన్నారు. మహాత్మా జ్యోతి రావు పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన దీనజన బాంధవుడన్నారు. సమ సమాజ స్థాపనలో భావితరాలకు నిత్య స్ఫూర్తి ప్రదాతగా, కాంతిరేఖగా నిలిచారన్నారు. అటువంటి ఉద్యమకర్త, సంఘసేవకుడు, సామాజిక తత్వవేత్త, మహిళా అభ్యుదయ వాది, నిరంతరం మహిళల విద్యాభివృద్ధికి కృషిచేసిన మహాత్మ జ్యోతిరావు పూలేను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ వర్ధంతి వేడుకల్లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కార్యదర్శి పాలమల్లికార్జున రావు, లీగల్ అడ్వైజర్ దాసరి అశోక్ కాంబ్లే, దార్ల ఏడుకొండలు, దేశయ్య, యువ నాయకులు శ్రీరామ్ శంకర్, మీజూరుమురళి, కోశాధికారి పిండి కేశవ, కస్తూరయ్య, అన్యం హేమంత్, పెనబాక దేవా, ప్రేమ్ కుమార్, శీను, రాయపు సురేష్ పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తిలో డొక్కా సీతమ్మ అన్నదానం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ శ్రీమతి డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణం నందు ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. గురువారం 20వ వారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు తోట గణేష్, తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్. ఐటీ కోఆర్డినేటర్ కావలి శివకుమార్. ఉపాధ్యక్షులు రవి కుమార్ రెడ్డి. జ్యోతిరామ్. పేట చిరంజీవి. హేమంత్ కుమార్. తేజ. దినేష్. హరి. ఉదయ్. లక్ష్మణ్, రమణ యాదవ్. మహేష్. ముని ప్రతాప్ యాదవ్, మనీ, దినేష్, గరిక సురేష్, కొప్పాల వెంకటేష్, గంధం శీను, వెంకటేష్, సాయి, ముని చంద్ర, మురగయ్య సూరిబాబు, వీర మహిళలు, రాజ్యలక్ష్మి, కవిత, లక్ష్మి,పేట శారద. నారాయణ గాయత్రి, శకుంతల, బత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం అన్ని దానాల కంటే మిన్న

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్సిసి సంయుక్తంగా సిమ్స్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో గురువారము మెగా రక్తదాన శిబిరము నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ విజయులు రెడ్డి మాట్లాడుతూ రక్తదానం చేయండి ఒకరికి జీవితాన్ని ఇవ్వండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ డాక్టర్ సురేష్ , వారి సిబ్బంది పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ , యూత్ రెడ్ క్రాస్ సొసైటీ కోఆర్డినేటర్, గణిత శాస్త్ర అధ్యాపకుడైన డాక్టర్ ధనంజయ రెడ్డి తన జీవితకాలంలో రక్తదాతగా 25వ సారి రక్తదానం చేసి విద్యార్థులందరికీ స్ఫూర్తి ప్రదాత అయ్యారు. ఈ రక్తదాన శిబిరంలో అర్హత కలిగిన 21 మంది రక్త దాతలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ సి ఎన్ లతా, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ హరిబాబు, డాక్టర్ రఘు, డాక్టర్ బాబు, కార్తీక్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు సహకారాన్ని అందించారు.




## మహిళకు వీల్ చైర్ పంపిణీ చేసిన జనసేన నాయకులు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరం పంచాయితీ కోట చెరువు దళితవాడ చెందిన పాపమ్మ పది సంవత్సరాల క్రితం బైక్ మీద నుండి



పడిపోయి, క్రమేణ నడకను కోల్పోయిన నిరుపేద పరామర్శించి, ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని.జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్పొరేషన్ సభ్యులు యుగంధర్ వీర్ చైర్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలోకార్వేటి నగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, టౌన్ ప్రెసిడెంట్ రాజేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, టౌన్ ఉపాధ్యక్షులు సూర్య నరసింహులు, ప్రధాన కార్యదర్శి మణి, గ్రామ పెద్దలు బాబు, నాగరాజు, బోయలపల్లి నాగరాజు, టౌన్ కమిటీ కార్యదర్శి ప్రభాకర్ పాల్గొన్నారు.

## రామ్మూర్తి నాయుడుకి రాష్ట్ర ఎస్సీ సెల్ సభ్యులు ఘన నివాళి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్ :** చంద్రగిరి నియోజకవర్గం నారావారిపల్లెలో గురు వారం జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరుడు దివంగత మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడి పెద్దకర్మ శుభ స్వీకరణలో పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పిస్తున్న జనసేన పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి, రాష్ట్ర ఎస్సీ సభ్యులు యుగంధర్, ఎమ్మెల్యే థామస్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం ఆయన నారా వారి పల్లెలోని ముఖ్యమంత్రి నివాసములో సీఎం చంద్రబాబును మంత్రి లోకేష్‌ను కుటుంబ సభ్యులను కలిసి సానుభూతిని తెలిపారు.

## సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** బాలాజీ కాలనీ వద్ద వెలిసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకం, హోమం, సాయి వ్రతం, కుంకుమార్చనలు,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించిన భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాంశెట్టి రాజశేఖర్, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావ్ పూలే వర్ధంతి

**పలమనేరు మేజర్‌న్యూస్ :** జ్యోతిరావ్ పూలే వర్ధంతి వేడుకల ను పలమనేరులో ఘనంగా నిర్వహించారు. పలమనేరు తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో బీసీ సెల్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు జ్యోతిరావు



చిత్రపటానికి పూజలు చేసి నివాళులర్పించారు. రాష్ట్ర కురవ సంఘ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడు, బిసి నాయకులు రవి, నాయకులు ఆర్బిసి కుట్టి, శ్రీనివాసులు, బ్రహ్మయ్య, ఖాజా, నాగరాజు, హరి,గిరిధర్, లోకేష్ ఆచారి, భాస్కర్ యాదవ్,హరీష్,రామకృష్ణ,సుబ్బయ్య,పురుషోత్తం, అస్లాం, రఘు తదితరులుపాల్గొన్నారు.



# బాల్య వివాహ రహిత సమాజం నిర్మిద్దాం

## - ప్రగతి సంస్థ డైరెక్టరు కేవీ రమణ

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** బాల్య వివాహ రహిత సమాజం నిర్మిద్దామని ప్రగతి సంస్థ డైరెక్టరు కేవీ రమణ పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ లో గురువారం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన బాల్ వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి. తొట్టంబేడు. కేవీబీపురం మండలాల్లో 50 గ్రామాల్లో 2.350 మంది ప్రజలు ప్రతిజ్ఞ చేశారన్నారు. శ్రీకాళహస్తిలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా జరిగే బాల్య వివాహాల గురించి 2006 సంవత్సరంలో శ్రీకాళహస్తి పత్రికలు వెలుగులోకి తెచ్చాయన్నారు. నాడు శ్రీకాళహస్తిలో ప్రారంభమైన ఉద్యమం నేడు దేశ వ్యాప్తంగా జరుగుతోందన్నారు. ఇందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం బాల్ వివాహ ముక్త్ భారత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రగతి సంస్థ 2023-24లో సుమారు 120 బాల్య వివాహాలను ఆపిందన్నారు. ఇందుకు తమకు చాలా మంది సహకారం అందించారన్నారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం దేశ వ్యాప్తంగా పనిచేస్తున్న 250 కి పైగా ఎన్జీవోల జాతీయ కూటమిలో ప్రగతి సంస్థ కూడా ఒకటి అని కేవీ రమణ చెప్పారు. కేంద్ర మహిళ. శిశు సంక్షేమశాఖ మంత్రి అన్నపూర్ణాదేవి ప్రారంభించిన బాల్ వివాహ్ ముక్త్ భారత్ ప్రచారానికి ప్రగతి సంస్థ పూర్తి మద్దతు ఇస్తోందన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తాము ప్రారంభించిన ప్రచారం నేడు దేశవ్యాప్త ఉద్యమం కావడం గర్వంగా ఉందన్నారు. ఇక ఈ సమావేశంలో ఏర్పేడు మండలం కృష్ణగిరి కాలనీకి చెందిన బాల్యవివాహ బాధిత మహిళ శైలజ మాట్లాడుతూ. ఈ సామాజిక నేరాన్ని అంతమొందించాలన్న ప్రభుత్వ సంకల్పం హర్షణీయమన్నారు. తనకు 16 ఏళ్ల వయసులో ఇష్టం లేని పెళ్లి చేశారని ఇద్దరు ఆడపిల్లలు పుట్టారని లింగ వివక్షత చూపుతూ భర్త తనను మానసికంగా. శారీరకంగా చాలా బాధ పెట్టి విడాకులు ఇవ్వాలని ఒత్తిడి చేశారన్నారు. దీంతో తాను ప్రగతి సంస్థని సంప్రదించానన్నారు. ప్రగతి సంస్థ తన పరిస్థితి చూసి తనకు కావలసిన వసతులు కల్పించి. మధ్యలో ఆగిపోయిన చదువును వారి సొంత ఖర్చులతో చదివించారన్నారు. ఓపెన్ లో పదవ తరగతి పరీక్ష రాయించి. టైప్ రైటింగ్. కంప్యూటర్ విద్యను నేర్పించారన్నారు. ప్రగతి సంస్థ సహకారంతో నేడు తాను సమాజంలో ఇద్దరు




ఆడపిల్లలతో ధైర్యంగా జీవనాన్ని కొనసాగిస్తున్నారు. తనలాగే ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను వ్యతిరేకించాలని శైలజ కోరుకున్నారు. ఈ సమావేశంలో విన్స్ డైరెక్టర్ మీరా. ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ రాజారెడ్డి, కమ్యూనిటీ సోషల్ వర్కర్లు మధు కుమార్. మల్లిఖార్జున. జయలక్ష్మి. శిరీష. పాల్గొన్నారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పుత్తూరు చెందిన క్రీ.శే. తులసి జయంతి సందర్భంగా వారి తల్లిదండ్రులు తల్లి ఉషారాణి తండ్రి షణ్ముగం. రాస్ వృద్ధాశ్రమం నందు అన్నదానం పండ్లు స్వీట్ ఏర్పాటు చేయండి జరిగినది ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు మునుస్వామి, రమణ, వెంకటరమణ ,జయచంద్ర, భీమారావు, లక్ష్మీపతి, సోము, గుర్రప్ప, బాబు, తదితరులు పాల్గొన్నారు.



## తిరుమలపై కనకపీఠం ఏర్పాటు చేయాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీవారి సన్నిధిలో కనకపీఠం ఏర్పాటు చేయాలని తిరుమల తిరుపతి కురబకుల సేవా సంఘం నేతలు మంత్రి సవితను కోరారు. జిల్లా పర్యటనలో భాగంగా తిరుపతికి విచ్చేసిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితను గురువారం ఓ ప్రైవేట్ హోటల్లో కురబ కుల సేవా సంఘం నేతలు రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండ్లూరు శ్రీనివాసులు, తిరుపతి జిల్లా అధ్యక్షులు మంగిరి రెడ్డెప్ప, యూత్ అధ్యక్షులు రుయా మల్లి మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలపై వినతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీవారికి కలిగయు ప్రత్యక్షదైవమైన శ్రీవేంకటేశ్వరస్వామికి గొప్ప భక్తుడైన భక్తకనకదాసుఅని, ఆయన జ్ఞాపకార్థంగా కనకపీఠాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే తిరుపతిలో కురబ భవన నిర్మాణం కోసం స్థలం మంజూరు చేయాలని, నగరంలోని ప్రధాన కూడలిలో ఒకచోట భక్త కనకదాసు విగ్రహం ఏర్పాటు చేసేందుకు కృషి చేయాలని కురబ సంఘ నేతలు విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి తిరుమలలో కనకపీఠం కొరకు ఏర్పాటుకు కృషి చేస్తానని, కురబ భవనం స్థలం కోసం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మంత్రితో కలిసి పూలే విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రిని కుటుంబ సంఘ నేతలు ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. కురబ నగర అధ్యక్షులు హరినాథ్, జిల్లా కార్యదర్శి రమేష్, ఆదినారాయణ, పోతయ్య, జిల్లా ఉపాధ్యక్షులు రఘురాం, శంకరయ్య, శ్రీనివాసులు, రెడ్డిశేఖర, రెడ్డి సుధాకర, చంద్ర పాల్గొన్నారు.

# బహుజన పితామహుడు మహాత్మా జ్యోతి రావ్ పూలే 134 వర్ధంతి

**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేటలో మహాత్మా జ్యోతి రావ్ పూలే 134 వ వర్ధంతి సందర్భంగా పూలే చిత్ర పటానికి పూలమాలతో ఆవిష్కరించి, విసికె. పార్టీ, సమతా సైనిక్ దళ్. ఆధ్వర్యంలో ఆ మహనీయునికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన సేవలను కొనియాడుతూ మనిషిని మహోన్నతుడుగా తీర్చి దిద్దేది చదువు ఒక్కటే అని భారతీయులు అందరూ చదువు కోవాలని, ముఖ్యంగా మహిళలు చదువు కోవాలని, తను సొంతంగా భార్యకు చదువు నేర్పించి, సొంతంగా పాఠశాలలు ఏర్పాటుచేసి చదువు చెప్పిన ఘనత వారిది.. బడుగులు బానిసలు గా ఉండడానికి వీలు లేదు అని , బ్రాహ్మణీయ దోపిడీ వ్యవస్థని ఎదిరించి సొంతంగా పాఠశాలలు పెట్టారు.. ఆ మహనీయులు కృషి ఫలితమే ఈ రోజూ భారతీయులు అందరూ చదువుకుని అన్నీ రంగాలులో ఉన్నారు అనే దానికి కారణం ఆ మహనీయుల నీ వారి సేవలు కొనియాడారు.. కార్యక్రమంలో విసికె పార్టీ సూళ్లూరుపేట నియోజక వర్గ ఇన్చార్జి యం చెంగయ్య, తడ విసికె పార్టీ నాయకులు శ్రీరాములు బాబాసాహెబ్ అంబేడ్కర్ మాతృ సంస్థ సమతా సైనిక్ దళ్. రాష్ట్ర కన్వీనర్ జైభీమ్. అంకన్న. మాస్టర్.. మహాత్మా జ్యోతి రావ్ పూలేకి ఘనంగా నివాళులు అర్పించి ఆయన సేవలు కొనియాడి ముఖ్యంగా ప్రజల్లోకి తీసుకెళ్లి యువతని చైతన్యం పరచాలని పిలుపు నిచ్చారు.

# పుదిపట్ల లో జిల్లా స్థాయి ఖోఖో జోనల్స్ పోటీలు

**చౌడేపల్లి,మేజర్ న్యూస్:** మండలం లోని పుదిపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జరిగిన జిల్లా స్థాయి ఖోఖో జోనల్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కేశవ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు పద్మజ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమం లో సీనియర్ పి.ఈ.టి రామచంద్రయ్య,కమిటి చైర్మన్ మనోహర్ రెడ్డి,గ్రామస్తులు ఉదయ్ కుమార్ రెడ్డి,రాజారెడ్డి,లాజర్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో మొత్తం 25 టీములు,25 పి.ఈ.టీలు పాల్గొన్నారు.అనంతరం అతిథులు పాల్గొన్న జట్లను పరిచయం చేసుకున్నారు.హోరా,హోరీగా జరిగిన పోటీలలో సీనియర్ బాయ్స్ విభాగం లో విన్నర్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుదిపట్ల,రన్నర్స్ గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడేపల్లి, సీనియర్ బాలికల విభాగంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుదిపట్ల,రన్నర్స్ గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రొంపిచర్ల,అలాగే జూనియర్స్ విభాగం బాయ్స్ లో విజయవాణి హైస్కూల్ చౌడేపల్లి,రన్నర్స్ విజయవాణి హైస్కూల్(ఐసిఐసి) చౌడేపల్లి,జూనియర్స్ బాలికల విభాగం విన్నర్స్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పుదిపట్ల,రన్నర్స్ మున్సిపల్ హైస్కూల్ మేలుపట్ల గెలుపొందారని నిర్వాహకులు తెలియజేశారు.గెలుపొందిన జట్లు కు బహుమతులు ప్రధానం చేశారు.



# హింసకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయంలో హింసకు వ్యతిరేకంగా మండల అధికారి ప్రమీల రాణి ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 25 తేది నుండి డిసెంబర్ 23 ఈ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు జరుగుతుందన్నారు. ముఖ్యంగా పట్టణ ' గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు లింగ వివక్ష 'బాల్య వివాహము, బాలిక విద్య' గృహ హింస లాంటి వాటిపై వెలుగు సంఘ సభ్యులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో ఏపియం, సి.సి.యస్, వి. ఓ.ఎ.యస్, తదితరులు పాల్గొన్నారు.



## విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త పూలే

**కోట, మేజర్ న్యూస్:**మహాత్మ జ్యోతిరావు పూలే 134వ జయంతిని కోట పట్టణంలోని జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గురుకుల పాఠశాల పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం రిటైర్డ్ టీచర్, వీసీకే పార్టీ నాయకులు ఆర్వీ రమణయ్య మాట్లాడుతూ బహుజనులలో చంపబడ్డ బలాన్ని తెంపబడ్డ జ్ఞానాన్ని పునఃప్రతిష్ట చేయటానికి పుట్టిన మహానుభావుడని పూలే అని పేర్కొన్నారు. బహుజనుల్లో సామాజిక తొలివిప్లవ యుద్ధతంత్రం నేర్పిన వీరుడని ప్రశంసించారు. బానిసవిముక్తి రహస్యాన్ని విప్పిన జనయోధుడని, బహుజన బతుకుల్లోఅక్షరజ్వాల రగిల్చిన స్ఫూర్తిదాత జ్యోతిరావు పూలే అన్నారు. జ్యోతిరావు పూలే సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘానికి సేవకుడిగా పనిచేశారన్నారు. పూలే మహారాష్ట్రలో వ్యవసాయ తోటమాలి కులానికి చెందిన కుటుంబంలో జన్మించిన సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్తగా పరిణితి చెందారన్నారు. సావిత్రిబాయి పూలే మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించడానికి కృషి చేశారన్నారు. అలాగే పులే బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించి మహిళా విద్యకు పునాదివేశారన్నారు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన దేశంలో మొట్టమొదటి జంటగా ఈ దంపతులు నిలిచారన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా జ్యోతిరావు పూలే అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా బి.ఎస్.పి నాయకులు షోడవరం సుధాకర్ (అహింస), విసికే పార్టీ నాయకులు రిటైర్డ్ టీచర్ ఆర్వీ రమణయ్య,వైస్ ప్రిన్సిపాల్ సరిత, విజయకుమార్ , స్టాఫ్, నాన్ టీచ్చింగ్ స్టాఫ్, విద్యార్థులు పాల్గొన్నారు.



## బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరిని కలిసిన సంఘమిత్రలు.

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** రాజమండ్రి ఎంపీ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరిని చిత్తూరు జిల్లాలోని రొంపిచెర్ల, పులిచెర్ల మండలాలకు చెందిన సంఘమిత్రలు కలిశారు. రేణిగుంట ఎయిర్ పోర్ట్ లో ఆమెను కలిసి వారి సమస్యలను చెప్పుకున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రొంపిచెర్ల మండలంలో 10 మంది సంఘమిత్రలను, పులిచెర్ల మండలంలో 7 మంది సంఘమిత్రలను తొలగించారు. దీంతో సంఘమిత్రలు బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదాసి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఎంపీ పురందేశ్వరి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. సంఘమిత్రలను విధుల్లోకి తీసుకునేందుకు జిల్లా అధికారులు, ఏపీఎంలను ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర యువ మోర్చా ఉపాధ్యక్షులు మాదాసి లోకేష్, సంఘమిత్రలు రష్యా బేగం, సుమతి, సుధారాణి, సుమతి, గీతా, పర్వీన్, ఎస్. షానాజ్, జగదీశ్వరి, ముబీనా తదితరులు పాల్గొన్నారు.



## భక్తులకు అన్నదానం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** కొంకావీధిలోని సాయిబాబా మందిరంలో శ్రీసాయి బాబా విగ్రహం ప్రతిష్టంచి 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం మందిరం వద్ద సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదానం చేశారు. దీనికి ముందు మందిరంలో శ్రీసాయి బాబాకు శ్రీద్వారకామాయి శ్రీషిరిడీ సాయిబాబా సేవా సమాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సమాజ్ ప్రతినిధులు మబ్బు దేవనారాయణరెడ్డి, కుడితి సుబ్రమణ్యం, దుర్గం శ్రీనివాస్, మర్ధం శివ, సి.రమేష్, పి.విజయలక్ష్మి, హరిబాబు, గణేష్, తిరుమలయ్య, దశరథ, ప్రభాకర్, ఆనంద్, భక్తులు పాల్గొన్నారు.



## జ్యోతిబా పూలే చిత్రపటానికి కలెక్టర్ పుష్పాంజలి

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్:** మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ మహారాష్ట్రలోని పూణేలో జన్మించిన జ్యోతి రావు పూలే అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు చివరి వరకూ రాజీలేని పోరాటం చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ దేశానికి వారు చేసిన సేవలు చిరస్మరణీయం అని అన్నారు. స్త్రీ, పురుషుల మధ్య లింగవివక్షను పూలే వ్యతిరేకించారని అన్నారు. సమానత్వం, స్వేచ్ఛ, ఐకమత్యంతో కూడిన సమ సమాజాన్ని కాంక్షించాడని అన్నారు. జ్యోతిబా పూలే ఆదర్శనీయుడు, చిరస్మరణీయుడు అని మనం అందరం ఆయన అడుగు జాడల్లో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, కలెక్టరేట్ అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



## అడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** సమాజంలోని అసమానతలను రూపుమాపుతూ సామాజిక హక్కులు కల్పించిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే అని ఉమ్మడి చిత్తూరు జిల్లా బీసీ సంఘం, జనసేన నాయకులు నెలవాయి మురళీకృష్ణ అన్నారు. పూలే 134వ వర్ధంతి సందర్భంగా బాలాజీ కాలనీలోని ఆయన విగ్రహానికి బీసీ నేత జయరాం యాదవ్ తో కలిసి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సామాజిక ఉద్యమకారుల మహిళల విద్య కోసం పేదల అణగారిన వర్గాల వారి హక్కుల కోసం అంటరానితనాన్ని రూపుమాపడం కోసం పూలే ఎనలేని కృషి చేశారని తెలిపారు.



## జ్యోతిరావు పూలే కు నివాళులర్పించిన రాజేష్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే పూలే వర్ధంతిని పురస్కరించుకొని గురువారం సత్యవేడు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త నూక తోటి రాజేష్ తన కార్యాలయంలో జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం అక్కడే ఏర్పాటు చేసిన సమావేశంలో రాజేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో అలవి కాని హామీలు ఇచ్చి వాటిని అమలు చేయలేక గత ప్రభుత్వంపై నిందలు వేస్తూ రాష్ట్ర ప్రభుత్వంకాలం వెలదీస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతోందని, ఇటువంటి విధానాలకు స్వస్తి పలకాలని ఆయన హితవు పలికారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. సంపద సృష్టి అంటే అప్పులు చేయడమేనా అని, ఆరు నెలలు తిరగకుండానే ఏకంగా 63 వేల కోట్లు అప్పులు చేసిందని ఆయన ఎద్దేవా చేశారు.



## రామ్మూర్తి నాయుడు కర్మ క్రియలలో ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** నారావారిపల్లెలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోదరులు. మాజీ శాసన సభ్యులు నారా రామ్మూర్తి నాయుడు దశ దినకర్మలో నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పూలు సమర్పించి నివాళులు అర్పించారు.



# మహాత్మా జ్యోతిబాపూలే సేవలు చిరస్మరణీయం ఆదర్శనీయం

### ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ, చేనేత, జౌళి శాఖా మంత్రి ఎస్. సవిత

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబాపూలే అని కూటమి ప్రభుత్వంలో మన ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడుపాలన జ్యోతిబా పూలే అడుగు జాడల్లో నడుస్తున్నదని ఇది మంచి ప్రభుత్వం అని ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ, చేనేత, జౌళి శాఖా మంత్రి ఎస్.సవిత పేర్కొ న్నారు. గురువారం ఉదయం తిరుపతి పట్టణంలోని స్థానిక గ్రాండ్ రిడ్జ్ మీటింగ్ హాల్ నందు మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సంద ర్భంగా వారి చిత్రపటానికి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పుష్పాంజలి ఘటించారు. మంత్రి మాట్లాడుతూ మహాత్మా జ్యోతిబా పూలే ఒక గొప్ప వ్యక్తి అని, సమాజంలో బడుగు బలహీన వర్గాలవారందరూ విద్యావంతులు కావలనే ఉద్దేశంతో ఆ రోజుల్లోనే ఆయన పోరాటం చేసారని, ముఖ్యంగా మహిళలు కూడా విద్యావంతులు కావాలని, అన్ని రంగాలలోని మహిళలు ముందుండాలని ఆ కాలంలో మహిళలు చదువుకోకూడదని ఇబ్బందులు పెట్టిన సమయంలో మొదటగా తనభార్య సావిత్రిపూలేకి విద్య నేర్పించి ఆమె ద్వారా ఎంతో మందికి విద్యా దానం చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి బీసీల సంక్షేమానికి 39 వేల కోట్లను కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానిదన్నారు. అసంపూర్తిగా ఉన్న 70 శాతం నుండి 80 శాతం పనులు పూర్తయిన బీసీ వసతి గృహాలు, రెసిడెన్షియల్ హాస్టళ్లను గౌరవ ముఖ్యమంత్రి మార్గదర్శకాల మేరకు త్వరలో పూర్తి చేయనున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రారంభించామని త్వరలో ఆన్లైన్ ద్వారా కూడా శిక్షణ ఇవ్వనున్నామన్నారు. బి సి భవన్ లు కూడా త్వరలోనే పూర్తి చేస్తామని, బిసిల ప్రభుత్వం ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ, సాధికార అధికారి చంద్రశేఖర్, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్వర్ణముఖి నది జలహారతులుపై ఈఓ సమీక్ష

**శ్రీకాళహస్తి దేవస్థానం, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈనెల 30 తేదీన నిర్వహించే స్వర్ణముఖినదీ హారతులకు ఏర్పాట్లుపై శ్రీకాళహస్తి దేవస్థానం పాలకమండలి భవనంలో అధికారులతో సమీక్ష సమావేశం శ్రీకాళహస్తి దేవస్థానం ఈవో బాపిరెడ్డి నిర్వహించారు. ఈ నెల 30వ తేదీన కార్తీక మాసం పరిష్కరించుకుని స్వర్ణముఖి నది హారతులు శాస్త్రోక్తంగా సమర్పించ నున్నారు. ప్రతి సంవత్సరంలాగే జల వినాయక ఆలయం సమీపం లోని స్వర్ణముఖి నదిలో హారతులు సమర్పించే ఘట్టానికి వేదికను రెండు రోజుల నుంచే సిద్ధం చేస్తున్నారు. ముక్కంటి ఆలయ ఇంజనీరింగు అధికారులు షెడ్లు, విద్యుత్ దీపాలంకరణ, భక్తులకు అవసరమైన వసతులు కల్పించే పనులు చేపట్టారు. శ్రీకాళహస్తీశ్వ రాలయ ఈవో బాపిరెడ్డి అధికారులతో కలిసి స్వర్ణముఖి హారతుల ఏర్పాట్లను పరిశీలించారు. శ్రీకాళహస్తి దేవస్థానం ఈవో బాపిరెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించనున్న స్వర్ణముఖి నదీ హారతుల ఉత్సవంపై స్వర్ణముఖి నదిలో ఏర్పాట్లను పరిశీలించి, ఈనెల 30న కార్తీక మాసం ముగింపు సందర్భంగా నదీ హారతులు వేడుకను నిర్వహించనున్నమని. ఈ మేరకు జలవనరులు శాఖ,అగ్నిమాపక. పురపాలకశాఖ అధికారులతో పరిపాలనభవనంలో ఏర్పాట్లపై సమీక్షించి ఆయా శాఖల పరిధిలో విధివిధానాలపై చర్చించి భక్తులందరూ నదీహారతులు వీక్షించేలా ఆలయ ఇంజనీరింగ్ శాఖకట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించామని తెలియజేశారు.

## పూలే విగ్రహానికి నరసింహయాదవ్ నివాళులు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** పేద బడుగు బలహీనవర్గాలకు ఆశాజ్యోతిగా, సమాజంలో సమానత్వాన్ని నింపే స్ఫూర్తి ఇచ్చిన మహ యుడు జ్యోతిరావు పూలే అని టిడిపి పార్లమెంటు అధ్యక్షులు నరసింహ యాదవ్ అన్నారు. గురువారం జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని పురస్కరించుకొని బాలాజీ కాలనీలోని ఆయన విగ్రహం వద్ద టిడిపి, బిసి శ్రేణులతో కలిసి నివాళులర్పించారు. జ్యోతిరావు పూలే కలలో గన్న ఆశయాల కోసం యువత, నేటి సమాజం శ్రమించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నేత అశోక్ సామ్రాట్ యాదవ్, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేజర్ల మనోహరా చారి, జిల్లా స్వర్ణాంధ్ర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు తిరుమల ఆచారి, నగర అధ్యక్షులు శ్రీమంతుల రామయ్య ఆచారి, వేలూరు ప్రసాద్ ఆచారి, ఆదిమూలం మురళి ఆచారి, సుబ్రహ్మణ్యం ఆచారి పాల్గొన్నారు.



## జాతర పేరుతో బలవంతపు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అను బంధం దేవాలయం శ్రీకాళహస్తి ఏడు గంగమ్మల జాతర సందర్భంగా ఎవరైనా వ్యాపారులు. సంబంధిత ప్రాంత వ్యక్తులుదగ్గర. కుటుంబాలు దగ్గర జాతర పేరుతో బలవంతపు వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని శ్రీకాళహస్తి డిఎస్పి కే.నరసింహమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ డిసెంబర్ మొదటి వారం లో శ్రీకాళహస్తి పట్టణం ఏడుగంగమ్మలు జాతర మొదలవుతున్నదని. కొంతమంది అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని మాకు సమా చారం వచ్చింది. అక్రమ వసూళ్లు చేస్తే కఠినంగా శిక్షిస్తామన్నారు.

## మండల సర్వసభ సమావేశం

**శాంతిపురం మేజర్‌న్యూస్:** మండల సచివాలయంలో ఎంపీపీ వసుంధర కోదండ రెడ్డి అధ్యక్షతన గురువారం మండల సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ సర్వసర సమావేశానికి చాలా మంది ప్రజా ప్రతినిధులు హాజరు కాలేదు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పై తప్ప ఎక్కువగా చర్చ జరగలేదు. ఉపాధి హామీ పథకంలో భాగంగా మండ లంలో ఇప్పటివరకు ఇచ్చిన గోకులం షెడ్లను కేవలం తెలుగుదేశం పార్టీకి చెందిన వారికి మాత్రమే ఇచ్చారని మొరసనపల్లి ఎంపీటీసీ ఆర్ముగం తెలిపారు. ఈ విషయంపై ఎంపీడీవో స్పందిస్తూ అలాంటివి ఏమీ లేదని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి గోకులం షెడ్లు మంజూరు అవుతాయని ఆయన సమాధానం ఇచ్చారు. పలు పంచాయతీలలో ఉపాధి హామీ పథకంలో యంత్రా లతో పనిచేయించి బిల్లులు పెడుతున్నారని, పనిచేయని వారికి కూడా ఈ పథకం కింద కూలి డబ్బులు వేస్తున్నారని తెలిపారు. ఈ విషయంపై ఏపీఓ హరినాథ్ స్పందిస్తూ వీటన్నిటిని పరిశీలి స్తామని ఇలాంటి సంఘటనలు పున రావృత్తం కాకుండా చూసు కుంటామని తెలిపా రు. విద్యుత్ శాఖ ఏడి శివ శంకర్ సర్వసభ సమావేశంలో మాట్లాడుతూ మండలంలో కొత్తగా మూడు సబ్‌స్టేషన్లు రానున్నాయ ని దీని ద్వారా మండలంలో లోవోల్టేజ్ సమస్య తగ్గుతుందని తెలిపా రు. 121 పెద్దూరు ఎంపీటీసీ రవికుమార్ మాట్లాడుతూ రోడ్డు రవాణా శాఖ వారు విజలాపురం నుండి వయా బెండనకుప్పం మీద కేజిఎఫ్‌కు వెళ్లే బస్సును అందుబాటులోకి తేవాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారి అప్పోజీ సమావేశంలో మాట్లాడుతూ వ్యవసాయ పంటలపై రైతులు బీమా చేసుకోవాలని తద్వారా పంట నష్టం నుండి బయటపడగలమన్నారు. వివిధ శాఖల సంబంధించిన అంశాలపై చర్చను నిర్వహించి సమావేశాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ పట్టాభి, సరస్వతీరమేష్, ఎంపీటీసీలు, రవికుమార్ సర్పంచ్లు, ఎంపీడీవో ప్రేమ్‌కుమార్, ఏవో హేమమాలిని, అధికారులు పాల్గొన్నారు.



